# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 198 | సోమవారం 14-07-2025 | పేజీలు : 12 | వెల-3







# ప్రీ ప్రైమరీ బాధ్యత ఎవరిది?

పల్లె వెలుగు హైద్రాబాద్

- స్పష్టత ఇవ్వని సర్కార్
- పర్యవేక్షణ లేదు ఏ శాఖ పరిధో తెలీదు
- 572 ప్రభుత్వ ప్రీ ప్రైమరీ స్కూళ్లలో
- 6,146 మంది విద్యార్థులు
- చదువు చెప్పేందుకు టీచర్లు లేరు
- మార్గదర్శకాలూ లేవు







- తిరుమలగిరి సభలోలాంఛనంగా
- ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లాలో
- అత్యధికంగా కొత్త కార్డులు
- ఇకపై నిరంతర ప్రక్రియగా
- కొనసాగుతుందని ప్రకటించిన ప్రభుత్వం



కొత్త రేషన్‌కార్డుల పంపిణీ సోమవారం నుంచి ప్రారంభంకానుంది. సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో సోమవారం సాయంత్రం జరిగే సభలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఈ కార్డుల పంపిణీని ప్రారంభించనున్నారు. జాతీయ ఆహారభద్రతా చట్టం రూపొందించి అమలులోకి వచ్చిన సందరరేలో ఆహార?భద్రతా కార్డులను అందజేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు అడపాదడపా ఒకటి, రెండుతప్ప విస్త ృత స్థాయిలో కొత్త రేషన్‌కార్డుల పంపిణీ జరగలేదు. పాత కార్డుల్లో కొత్త కుటుంబ సభ్యుల పేర్ల నమోదు, అదేవిధంగా కుటుంబాలు విడిపోయిన తర్వాత కొత్త కుటుంబాలకు రేషన్‌కార్డుల పంపిణీ జరగకపోవడంతో ఎన్నికల్లో ఇది



# మద్యం డీలర్ల నుంచి ముడుపుల వసూళ్ళు

- లిక్కర్ స్కామ్‌లో వీడియోలు రికవరీ!
- డెన్‌లలో నోట్ల కట్టల పంపిణీ దృశ్యాలు
- టెక్నాలజీ సాయంతో ఎఫ్ఎస్ఎల్ వెలికితీత
- నాడు ముడుపుల పంపిణీపై వీడియోలు వాటిని 'పెద్దల'కు పంపిన నిందితులు
- సెల్‌ఫోన్లలో డిలీట్ చేసినా 'డేటా రిట్రీవల్'
- కట్టల మధ్యలో రాయలసీమ నేత అనుచరుడు
- 17న కోర్టుకు చార్జిషీట్ సమర్పించనున్న సిట్



జగన్ పాలనలో జరిగిన లిక్కర్ స్కామ్‌లో ముడుపుల వసూళ్ల నుంచి పంపిణీ వరకూ పక్కా పథకం ప్రకారం చేశారు. మద్యం డీలర్ల నుంచి ముడుపులు వసూలు చేశాక 'పెద్దల'కు చేరవేసేవారు.ఇదంతా లిక్కర్ స్కామ్‌లో కీలక సూత్రధారి రాజ్ కసిరెడ్డి డైరెక్షన్‌లో జరిగింది. నిందితులు లిక్కర్ సొమ్ము పంపిణీకి ముందు వీడియోలు తీశారు.డెన్‌లలో దాచిన డబ్బుల వివరాలను సెల్‌ఫోన్లలో చిత్రీకరించారు.ఈ వీడియోలను సంబంధిత వ్యక్తులకు పంపారు.ఎన్నికల తర్వాత ఊహించని ఫలితం రావడంతో అప్రమత్తమైన రాజ్ కసిరెడ్డి తాను ఏర్పాటు చేసుకున్న వసూళ్ల నెట్ వర్క్‌లోని ప్రతి వ్యక్తినీ హైదరాబాద్‌కు పిలిపించి వారి సెల్‌ఫోన్లు తీసుకున్నాడు.ప్రతి ఫోన్‌కూ కనీసం లక్ష రూపాయలకు తగ్గకుండా వారికి ఇచ్చేసి కొత్త ఫోన్ తీసుకోవాలని సూచించాడు.ఇక లిక్కర్ ఆర్డర్లు పెట్టిన కంప్యూటర్లను డిపోల్లో ధ్వంసం చేశారు.ఇలా సాక్ష్యాలు దొరక్కుండా జాగ్రత్తలు తీసుకున్నారు.



# సింగపూర్ పర్యటనకు వెళుతున్న సీఎం చంద్రబాబు

- ఈ నెల 26 నుంచి 30 వరకు సింగపూర్ పర్యటన
- చంద్రబాబుతో పాటు వెళ్లనున్న మంత్రులు లోకేశ్, భరత్, నారాయణ, అధికారులు
- పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన అజెండా

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు త్వరలో ఈ నెల 26న సింగపూర్ పర్యటనకు వెళుతున్నారు. ఈ నెల 30 వరకు ఆయన పర్యటన సాగనుంది. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఆయన ఈ పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఈ పర్యటనలో చంద్రబాబుతో పాటు మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, నారాయణ, ఉన్నతాధికారులు కూడా పాల్గొంటారు. సింగపూర్ పర్యటనలో చంద్రబాబు బ ృందం అక్కడి ప్రభుత్వ పెద్దలతో మరియు వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశం కానుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పెట్టుబడి అవకాశాలను వారికి వివరించడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను కూడా తెలియజేస్తారు. ముఖ్యంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధనం మరియు మౌలిక

# కోట శ్రీనివాసరావు భౌతికకాయానికి నివాళులు అర్పించిన సీఎం చంద్రబాబు

- లెజెండరీ యాక్టర్ కోట కన్నుమూత
- జూబ్లీహిల్స్ లో కోట నివాసానికి వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు
- కోట కుటుంబ సభ్యులకు పరామర్శ




# ప్రీ ప్రైమరీ బాధ్యత ఎవరిది?

ప్రభుత్వ నిర్ణయాలు కొన్ని గందరగోళంగానే ఉంటాయి. ఆ విషయం తెలిసినా 'అడిగినప్పుడు చూద్దాంలే' అనే అధికారుల సాగతీత అడుగును ముందుకు పడనివ్వదు. అలాంటి నిర?యమే సర్కారు స్కూళ్లలో ప్రీప్రైమరీ తరగతుల నిర్వహణ. పుట్టిన బిడ్డకు మూడేండ్లు నిండగానే ప్రయివేటు స్కూళ్లలో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్లో చేర్పించేయడం పేరెంట్స్‌కు అలవాటైపోయింది. దీనివల్ల విద్యావకాశాలు కొందరికే పరిమితం అవుతున్నాయనే భావనతో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రీ ప్రైమరీ తరగతుల్ని నిర్వహించాలని భావించారు. దానిలో భాగంగా 362 పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతుల నిర్వహణకు గతంలో అనుమతులు ఇచ్చారు. నాలుగేండ్లు నిండిన పిల్లల్ని యూకేజీలో చేర్చుకుంటారు. ఏడాది తర్వాత ఆ పిల్లల్ని ఒకటో తరగతికి ప్రమోట్ చేస్తారు. ప్రస్తుత విద్యాసంవత్సరం (2025-26)లో మరో 210 పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రీప్రైమరీ తరగతులున్న ప్రభుత్వ పాఠశాలల సంఖ్య 572 పెరిగింది. ఈ స్కూళ్లలో 6,146 మంది విద్యార్థులు చేరారు. ఇప్పుడు వీళ్ల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది.

**చట్టాల్లో భిన్నత్వం** విద్యకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చట్టాలు పరస్పరం భిన్నంగా ఉన్నాయి. దీనితో గందరగోళం ఏర్పడుతుంది. రాష్ట్రంలో విద్యాహక్కు చట్టం ప్రకారం ఐదేండ్లు నిండిన పిల్లల్ని 1వ తరగతిలో చేర్చుకోవాలి. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన విద్యావిధానం ప్రకారం 6 ఏండ్లు నిండిన పిల్లల్ని 1వ తరగతిలో చేర్చుకోవాలి.రాష్ట్రంలో స్టేట్ సిలబస్ ఉన్న ప్రభుత్వ స్కూళ్లలో ఐదేండ్లు నిండిన వారికి 1వ తరగతిలో ప్రవేశం కల్పిస్తున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో సీబీఎస్‌ఈ, ఐసీఎస్‌ఈ సెంట్రల్ సిలబస్ ఉన్న స్కూళ్లలో 6 ఏండ్లు నిండిన వారికి 1వ తరగతిలో ప్రవేశం కల్పిస్తున్నారు. ఈ చట్టాల ప్రకారం ప్రీ ప్రైమరీ బాధ్యత ఎవరికి వర్తిస్తుందనే దానిపై స్పష్టత లేదు.

**విద్యాశాఖకే ఉండాలి** ప్రీప్రైమరీ తరగతుల నిర్వహణ బాధ్యతలు విద్యాశాఖ పరిధిలోనే ఉండాలని పిల్లల తల్లిదండ్రులు కోరుకుంటు న్నారు. అంగన్‌వాడీల పర్యవేక్షణలో ప్రీప్రైమరీ తరగతులను నిర్వహిస్తే ప్రయోజనం ఉండబోదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అంగన్‌వాడీ లకు ఇతర అనేక బాధ్యతలు ఉన్నాయి. రెండేండ్లు నిండిన పిల్లల ఆలనాపాలనా చూసుకోవడం సహా వారికి చదువుపై ఆసక్తి పెంచే కార్యక్రమాలను అక్కడి టీచర్లు చేస్తున్నారు. ప్రయివేటు స్కూళ్లలో నిర్వహిస్తున్న నర్సరీ, ఎల్‌కేజీ తరగతుల బాధ్యతల్ని గ్రామీణంలో అంగన్‌వాడీ టీచర్లు నిర్వహిస్తున్నారు. అందువల్ల ప్రీ ప్రైమరీని విద్యాశాఖకు అనుసంధానం చేస్తే తల్లిదండ్రులకు కూడా ప్రభుత్వంపై నమ్మకం కలుగుతుందనీ, ఎక్కువ మంది పిల్లలు వీటిలో చేరే అవకాశాలు ఉంటాయని చెప్తున్నారు.




**టీచర్లు లేరు** ప్రస్తుత విద్యాసంవత్సరంలో జూన్ 12న పాఠశాలలు పున:ప్రారం భమయ్యాయి. అదేనెల 6 నుంచి 19వ తేదీ వరకు జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు నిర్వహించారు. రాష్ట్రంలో ఇప్పుడున్న 362 ప్రీ ప్రైమరీ పాఠశాలలకు అదనంగా జులై 13 తేదీ మరో 210 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులకు అనుమతిస్తూ విద్యాశాఖ ఉత్తర్వులిచ్చింది. పాఠశాలలు ప్రారంభమై నెలరోజులు గడుస్తున్నా, ఇప్పటి వరకు ప్రీప్రైమరీ తరగతులను ఎవరు బోధించాలనే విషయంపై స్పష్టత లేదు. దీనికోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఉపాధ్యాయులను నియమించలేదు. కొత్తగా నియామకాలు చేపడితే ఆ టీచర్ల అర్హతలు, వేతనాలపైనా స్పష్టత రావాల్సి ఉన్నది. ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది కాబట్టి, తప్పనిసరై ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులే కొన్ని చోట్ల ఆ పిల్లలకు బోధన చేస్తున్నారు. ఏ శాఖ పరిధో తేలకపోవడంతో ఆ పిల్లలపై పర్యవేక్షణ కొరవడింది.

**మార్గదర్శకాలు ఇవ్వాలి** ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం వెంటనే మార్గదర్శకాలు విడుదల చేయాలి. అప్పుడే ప్రీ ప్రైమరీ విద్యార్థులకు సిలబస్, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం వంటివి సిద్ధమవుతాయి. గతంలో ఇచ్చిన 362 ప్రీ ప్రైమరీ అనుమతులు కాకుండా రాష్ట్రవ్యాప్తంగా మరో వెయ్యి ప్రభుత్వ పాఠశాలలకు అనుమతులు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దానిలో భాగంగా ఈ ఏడాది 210 పాఠశాలలకు అనుమతులు ఇచ్చారు. మరో 790 బడుల్లో ప్రీ ప్రైమరీ ప్రారంభానికి అనుమతులు రావాల్సి ఉంది. దీనికి సంబంధించిన దస్త్రం ముఖ్యమంత్రి కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్నట్టు సమాచారం. రాష్ట్రంలో 30,137 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వాటిలో 18,259 ప్రభుత్వ ప్రాథమిక స్కూళ్లు ఉన్నాయి. వీటన్నింటిలో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించాలని విద్యావేత్తలు కోరుతున్నారు. ఆకర్షణీయమైన తరగతి గదులు, ఆహ్లాదకరమైన వాతావరణం, ఆట వస్తువులు ఉండేలా తరగతి గదుల్ని తీర్చిదిద్ది, అవసరమైన సిబ్బంది, ఉపాధ్యాయులను నియమిస్తేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని సూచిస్తున్నారు.లి ఎవరి పరిధి%ౌా%?ప్రభుత్వ స్కూళ్లలో నిర్వహిస్తున్న ప్రీప్రైమరీ తరగతుల బాధ్యత ఎవరిదనే విషయంపై సర్కారు స్పష్టత ఇవ్వలేదు. ఇప్పుడున్న చట్టాల ప్రకారం ఐదేండ్లలోపు ఉన్న పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండాలి. అంటే ఆ పిల్లలంతా మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలోకి వస్తారు. విద్యాహక్కు చట్టం-2009 ప్రకారం ఐదేండ్లు నిండిన పిల్లలకే ఒకటో తరగతిలో ప్రవేశాలు కల్పించాలి. పాఠశాలల్లో చేరిన పిల్లలే విద్యాశాఖ పరిధిలోకి వస్తారు. ప్రీప్రైమరీలో నాలుగేండ్లు నిండిన పిల్లలను చేర్చుకుంటున్నారు. వారికి ఐదేండ్లు నిండకపోవడంతో విద్యాశాఖ పరిధిలోకి రావడం లేదు. నాలుగేండ్లు నిండడంతో మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలోకి వస్తున్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడంతో అయోమయం నెలకొంది.

# నేటి నుంచి కొత్త రేషన్‌కార్డులు

పాత, కొత్త దర ప్రధాన అంశం గా మారింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చాక కొత్త రేషన్‌కార్డుల పంపిణీ ప్రక్రియను చేపట్టింది. రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకునేందు కు వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చింది. వెరిఫికేషన్ ప్రక్రియ ను సైతంనిర్వహించి కొత్తకార్డులు అందించేందుకు రంగం సిద్ధం చేశారు.

**ఖాస్తుల నుంచి వడపోత** కొత్త రేషన్‌కార్డులను ఈనెల 14 నుంచి అధికారికంగా పంపి ణీ చేయనున్న నేపథ్యంలో అందుకోసం భారీగా వచ్చిన దరఖాస్తులను వడపోశారు. గతంలో మీ-సేవా కేంద్రాల ద్వారా చేసుకు న్న దరఖాస్తులతో పాటు, ప్రజాపాలన దరఖాస్తులు, ఇటీవల సేకరించిన దరఖాస్తులను మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇచ్చిన నివేదికల ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేశారు. అయితే పలు ప్రాంతాల్లో కార్డు ఉన్నవారికి, ఇన్‌కమ్ ట్యాక్స్ పేయర్స్‌కు, పట్టణ ప్రాంతాల్లో భవనాలు ఉన్నవారికి, ఐదెకరాల పైచిలుకు భూములు ఉన్నవారికి, కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నవారికి సైతం రేషన్‌కార్డు ఇస్తున్నారని, దీనిపై మరోసారి పరిశీలన చేయాలనే ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రధానంగా రెవెన్యూశాఖలో వీఆర్‌వోలు లేకపోవడంతో ఆర్‌ఐలే పరిశీలన బాధ్యతలు చూడడంతో వీఆర్‌ఏలపై ఆధారపడి లేక రాజకీయ నాయకుల సిఫార్సుల మేరకు అర్హుల జాబి తా తయారు చేసినట్టు పలు మండలాల్లో ఆరోపణలు వస్తున్నా యి. దరఖాస్తులను 13వ తేదీలోగా వందశాతం క్లియర్ చేయాలనే ఒత్తిడిలో అర్హుల పరిశీలనలో పారదర్శకత పాటించలేదనే విమర్శలు వస్తున్నాయి. అర్హులకే రేషన్‌కార్డులు ఇస్తే ఆహారభద్రత చట్టం ప్రయోజనం నెరవేరుతుందని, ఈ దిశగా ప్రభుత్వం పునరాలోచించాలని కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 5.60లక్షల రే షన్‌కార్డులు ఇస్తుండగా, అందులో అత్యధికంగా నల్లగొండ జిల్లాకు సంబంధించినవే 50వేల పైచిలుకు ఉన్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాలో సోమవారం నుంచి కొత్తగా 1.33లక్షల రేషన్‌కార్డులు అందుబాటులోకి రానున్నాయి. వీరందరికీ సెప్టెంబరు కోటా నుంచి రేషన్‌బియ్యం పంపిణీ చేస్తారు. రేషన్‌కార్డులో పేరున్న ప్రతీ లబ్ధిదారుడికి ఆరుకిలోల చొప్పున సన్నబియ్యం ప్రతినెలా ఇస్తారు. సన్నబియ్యం ఇస్తున్నప్పటి నుంచి రేషన్‌బియ్యాన్ని లబ్ధిదారులు ఠంచన్‌గా తీసుకుంటున్న నేపథ్యంలో అర్హులైన కుటుంబీకులు కొత్త కార్డుల కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది.

**రేషన్‌కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ**
**హరీష్, నల్లగొండ జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి**
రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం చేపట్టింది. అర్హులైన వారు, కొత్తగా నమోదయ్యేవారు ఎప్పటికప్పుడు వారి దరఖాస్తులను మీ-సేవా కేంద్రం ద్వారా, లేదా నేరుగా తహసీల్దార్ కార్యాలయాల్లో సమర్పించాల్సి ఉంటుంది. వాటిని పరిశీలించి అర్హులని తేలితే కార్డులు జారీ చేస్తాం. ప్రస్తుతం ప్రజాపాలన, మీ-సేవ, ఇటీవల తీసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హుల జాబితాను రూపొందించి కలెక్టర్ ఆమోదానికి పంపాం. కొత్తగా జారీ అయ్యే కార్డులకు వచ్చే సెప్టెంబరు నెల నుంచి రేషన్ కోటా కేటాయిస్తాం.

# మద్యం డీలర్ల నుంచి ముడుపుల వసూళ్లు

ఎంత తెలివైన దొంగ అయినా ఎక్కడో ఒక చోట దొరుకుతాడు అన్నట్టు..లిక్కర్ స్కామ్ నిందితులు ఆధారాలు లభించకుండా ధ్వంసం చేసినా తప్పించుకోలేకపోయారు.సిట్ బృందంలో టెక్నాలజీపై బాగా పట్టున్న అధికారులు రికవరీకి మార్గం వెతికారు.కసిరెడ్డి టీమ్ నుంచి సెల్‌ఫోన్లు దొరక్కపోయినా, వారు వీడియోలు పంపిన కొందరు నిందితుల సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.వారు కూడా ఆ వీడియోలను డిలీట్ చేసేశారు. అయితే అధికారులు ఏపీఎఫ్‌ఎస్‌ఎల్ వద్ద ఎలాంటి రిట్రీవల్ పరికరాలు ఉన్నాయో తెలుసుకుని.. 'డిలీట్ డేటా రిట్రీవల్' కోసం తాము స్వాధీనం చేసుకున్న నిందితుల ఫోన్లు పంపారు.దీంతో ఎన్నో రహస్యాలు వెలుగులోకి వచ్చాయి. వీడియోలతో పాటు చాటింగ్‌లు, సందేశాలు,ఫొటోలు సైతం బయట పడ్డాయి. అధికారులు రెండు కీలక వీడియోలు చూసి ఆశ్చర్యపోయారు. రెండు వేలు, ఐదు వందల నోట్ల కట్టలతో కూడిన డెన్‌లు చూసి.. 'సినిమాల్లోనే ఇలాంటి దృశ్యాలు చూశాం' అంటూ విస్తుపోయారు.సిట్ అధికారులు త్వరలో దాఖలు చేయనున్న చార్జిషీట్‌లో ఈ ఆధారాలను పొందపరచనున్నారు.అవన్నీ బయటకు వస్తే సంచలనాలు జరిగే అవకాశముంది.

**వీడియోల్లో ఏముందంటే...** ఓ వీడియోలో నల్లటి దుస్తులు ధరించిన ఓ వ్యక్తి నోట్ల కట్టల మధ్యలో నిల్చున్నాడు. 'ఈ ఐదు కోట్లు అక్కడికి.. ఈ ఏడు కోట్లు ఇక్కడికి.. ఆ రెండు వేల నోట్ల కట్టల బాక్సు ఫలానా చోటుకు.. ఈ ఐదొందల బండిల్స్ బ్యాగు ఆ కార్లోకి..' అంటూ ఎదురుగా ఉన్న వ్యక్తులకు చెప్పాడు. రాయలసీమలో వైసీపీలో కీలక నాయకుల్లో ఒకరికి ఆ వ్యక్తి అత్యంత సన్నిహితుడిగా సిట్ అధికారులు గుర్తించినట్టు సమాచారం. ఆ డబ్బు ఎవరెవరికి చేర్చాడు? అలా ఎన్నిసార్లు తరలించాడు? ఆ సమయంలో అక్కడున్న వ్యక్తులెవరు? అనే విషయాలపై కూపీ లాగినట్టు తెలుస్తోంది. మరో వీడియోలో వ్యక్తులు ఎవరూ కనిపించలేదు. అయితే పుస్తకాల షాపులో బుక్కులు పేర్చినట్లు భారీగా నోట్ల కట్టలు కనిపించాయి. అరెస్టయి రిమాండ్‌లో ఉన్న ఒక కీలక నిందితుడి సెల్‌ఫోన్ నుంచి ఈ వీడియోను రిట్రీవల్ చేసినట్లు తెలుస్తోంది.



**ఈ నెల 17న చార్జిషీట్** మద్యం కుంభకోణంలో ఏడు దశల్లో ప్రణాళికా బద్ధంగా దోపిడీ జరిగింది. సిట్ ఇప్పటి వరకూ 40 మందిని నిందితులుగా చేర్చింది. రాజ్ కసిరెడ్డితో పాటు మాజీ సీఎం జగన్ సెక్రటరీ ధనుంజయ్ రెడ్డి, వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు తొమ్మిది మందిని అరెస్టు చేసింది. సాక్షులు, అనుమానితులను 200మందికి పైగా విచారించింది. ఈ కేసులో భాగస్వామ్యం ఉన్న పది మందికి పైగా విదేశాలకు పారిపోయారు. ఈ కేసు విచారణలో మూడు నెలలకు పైగా సిట్ సేకరించిన ఆధారాలు ఈ నెల 17న విజయవాడ ఏసీబీ కోర్టుకు చేరనున్నాయి. మద్యం ముడుపుల వసూళ్లు, డెన్‌లలో దాచడం, కీలక వ్యక్తులకు పంపడం, ఎన్నికల్లో అభ్యర్థులకు పంపిణీ చేయడం, కీలక వ్యక్తుల పాత్ర, బినామీల ఆస్తులు, హవాలా మార్గంలో విదేశాలకు తరలించడం తదితర విషయాలపై చార్జిషీట్ దాఖలు చేయబోతున్నారు. పది రోజులకు పైగా ఇదే పనిలో నిమగ్నమైన సిట్ అధికారులు న్యాయ నిపుణులు, ప్రభుత్వ న్యాయవాదులతో చర్చిస్తున్నారు. ఎవరెవరు సూత్రధారులు, పాత్రధారులు అనే దానిపై పక్కా ఆధారాలతో పాటు టెక్నికల్ సాక్ష్యాలతో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయనున్నట్టు తెలుస్తోంది. ఎక్సైజ్ అధికారులు, గత ప్రభుత్వ పెద్దలు, వైసీపీ నాయకుల పాత్రపై కూడా ఇప్పటి వరకూ లభించిన ఆధారాలు సమర్పించబోతున్నట్లు తెలిసింది. ఈ నెల 21 నాటికి రిమాండ్ ఖైదీగా రాజ్ కసిరెడ్డికి 90 రోజులు పూర్తి అవుతుంది. ఈ లోపు చార్జిషీట్ దాఖలు చేయకపోతే డిఫాల్ట్ బెయిల్ వస్తుంది. దీంతో అభియోగ పత్రాన్ని సిద్ధం చేసిన సిట్.. సోమవారం నాటికి ప్రక్రియను ఓ కొలిక్కి తీసుకురానుంది. మంగళవారం న్యాయ నిపుణుల పరిశీలనకు పంపి మార్పులు, చేర్పులు ఉంటే సరిచేసి గురువారం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయనున్నట్లు సమాచారం.

# సింగపూర్ పర్యటనకు వెళుతున్న సీఎం చంద్రబాబు

సదుపాయాల రంగాలలో పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రయత్నాలు జరగనున్నాయి.

రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి తీవ్రంగా కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు చేస్తున్న విదేశీ పర్యటనలు రాష్ట్రానికి ఎంతో ముఖ్యమైనవిగా భావిస్తున్నారు. గతంలో కూడా ఆయన పలుమార్లు విదేశాల్లో పర్యటించి భారీ ఎత్తున పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురావడంలో సఫలమయ్యారు. సింగపూర్ పర్యటన కూడా అదే కోవలో జరుగుతుందని భావిస్తున్నారు. ఈ పర్యటన ద్వారా సింగపూర్ మరియు ఆంధ్రప్రదేశ్ మధ్య సంబంధాలు మరింత బలపడతాయని ఆశిస్తున్నారు. అంతేకాకుండా, సింగపూర్ వంటి అభివృద్ధి చెందిన దేశాల నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు ఉత్తమ విధానాలను కూడా స్వీకరించడానికి ఈ పర్యటన ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

# కోట శ్రీనివాసరావు భౌతికకాయానికి నివాళులు అర్పించిన సీఎం చంద్రబాబు

తెలుగు చిత్ర పరిశ్రమ గర్వించదగ్గ నటుడు కోట శ్రీనివాసరావు భౌతిక కాయానికి ఏపీ సీఎం చంద్రబాబు నివాళులు అర్పించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కోట శ్రీనివాసరావు నేటి ఉదయం తుదిశ్వాస విడిచారు. ఈ నేపథ్యంలో, సీఎం చంద్రబాబు హైదరాబాదు జూబ్లీహిల్స్ లోని కోట నివాసానికి వెళ్లారు. కోట భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళి అర్పించారు. అనంతరం, కోట కుటుంబ సభ్యులను పరామర్శించారు. తీవ్ర విషాదంలో ఉన్న వారిని ఓదార్చే ప్రయత్నం చేశారు. కోట సోదరుడు శంకరరావును అడిగి వివరాలు తెలుసుకున్నారు.

# రేపు ఢిల్లీకి ముఖ్యమంత్రి రేవంత్



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన ఖరారైనట్టు తెలిసింది. మంగళవారం (15న) మధ్యాహ్నమే ఆయన ఢిల్లీ వెళతారని.. 16, 17 తేదీల్లోనూ అక్కడే ఉంటారని సమాచారం. బీసీ రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలవడంతో పాటు పార్టీ అధిష్టా‘నంతో భేటీకానున్నట్టు తెలిసింది. 15న సాయంత్రం ఢిల్లీలో జరిగే మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ సభలో సీఎం పాల్గొనే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి. ఏపీ సీఎం చంద్రబాబు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో.. ఇరు తెలుగు రాష్ట్రాల సీఎంలు ఒకే వేదికను పంచుకునే అవకాశం ఉంది.

# స్వల్పంగా తగ్గిన గోదావరి

ఏలూరు జిల్లా పోలవరంలో గోదావరి వరద శాంతించింది. దీంతో పునరావాస కేంద్రాలకు చేరుకున్న ముంపు ప్రాంతాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. భద్రాచలం వద్ద ఆదివారం ఉదయం 41.30 అడుగులు నమోదవగా, సాయంత్రానికి 30.60 అడుగులకు చేరింది. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వేలోకి చేరుకున్న 7,29,590 క్యూసెక్కుల అదనపు జలాలను అధికారులు దిగువకు విడుదల చేశారు. పట్టిసీమ శివక్షేత్రం చుట్టూ వరద చుట్టుముట్టింది. లంక భూములు నీటమునిగాయి. కడెమ్మ స్లూయిజ్ వద్ద గేట్లు మూసివేయడంతో వరద స్లూయిజ్ గేట్లను ముంచెత్తింది. ధవళేశ్వరం వద్ద ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిలకడగా కొనసాగి ఆపై తగ్గుముఖం పట్టింది. ధవళేశ్వరం వద్ద గోదావరి నీటిమట్టం 10.90 అడుగులుగా నమోదైంది. పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలంలోని కనకాయలంక కాజ్ వేపై అడుగు మేర వరదనీరు ప్రవహిస్తోంది.

# విశాఖలో కుంభవృష్టి

### ఆకస్మికంగా ముంచెత్తిన వాన.. ఉరుములు, పిడుగులతో భారీ వర్షం
### నీటి ప్రవాహానికి కొట్టుకు పోయిన వాహనాలు



విశాఖనగరాన్ని వర్షం ముంచెత్తింది. ఆదివారం మధ్యాహ్నం సుమారు రెండు గంటల పాటు జోరున కురిసిన వర్షానికి కాలువలు,డ్రెయినేజీలు నిండిపోయి వరదలా పారింది.పలుప్రాంతాల్లో వాహనాలు సైతం కొట్టుకుపోయాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రతతో జనం అల్లాడిపోయారు. మధ్యాహ్నం 2గంటలకు ఒక్కసారిగా మేఘాలు కమ్మేసి ఉరుములు, పిడుగులతో భారీవర్షం కురిసింది. రోడ్లపై పార్కుచేసిన ద్విచక్రవాహనాలు కొట్టుకుపోయాయి. సీతమ్మధారలో 34.0,ధారపాలెంలో 24 మి.మీ. వర్షపాతం నమోదైంది.

**నేడు రెండు అల్పపీడనాలు** పశ్చిమబెంగాల్, ఉత్తర ఒడిశాకు ఆనుకుని ఉత్తర బంగాళాఖాతంలో ఆదివారం ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీని ప్రభావంతో సోమవారం నాటికి అల్పపీడనం ఏర్పడనుంది. ఇంకా ఆదివారం మధ్యప్రదేశ్‌లోని మధ్య, ఉత్తర ప్రాంతంలో మరో ఉపరితల ఆవర్తనం ఆవరించింది.దీని ప్రభావంతో సోమవారం మధ్యప్రదేశ్‌లోని వాయువ్య భాగంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఈ రెండు అల్పపీడనాల ప్రభావంతో ఒడిశా, శ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తూర్పు రాజస్థాన్‌లో పలుచోట్ల భారీ నుంచి కుంభవృష్టి వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. దీంతో ఈనెల 17వ తేదీ నుంచి ఉత్తరకోస్తాలో వర్షాలు పెరగనున్నాయి.ఈ నెల 18, 19న కోస్తాలో అనేక చోట్ల వర్షాలు, అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. ఆదివారం కోస్తా, రాయలసీమలో అనేక ప్రాంతాల్లో ఎండ తీవ్రత, ఉక్కపోతతో కూడిన వేడి వాతావరణం నెలకొంది.

# కోట మృతిపై ప్రధాని మోదీ స్పందన




టాలీవుడ్ సీనియర్ నటుడు కోట శ్రీనివాసరావు మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కోట మరణం పట్ల ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు. "కోట శ్రీనివాసరావు గారి మరణం బాధాకరం. ఆయన సినీ ప్రతిభ, బహుముఖ ప్రజ్ఞకు గుర్తుండిపోతారు. తరతరాలుగా ప్రేక్షకులను తన అదుతేమైన ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. సామాజిక సేవలో కూడా ఆయన ముందంజలో ఉన్నారు మరియు పేదలు మరియు అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడానికి కృషి చేశారు. ఆయన కుటుంబానికి, అసంఖ్యాక అభిమానులకు నా సంతాపం. ఓం శాంతి" అంటూ మోదీ తన ట్వీట్ లో పేర్కొన్నారు. కోట గతంలో బీజేపీ ఎమ్మెల్యేగా గెలిచిన సంగతి తెలిసిందే.

# నంద్యాల జిల్లా వ్యాప్తంగా నేటి తెల్లవారుజామున విస్తృతంగా (సి ఏ ఎస్ ఓ) కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్.





## 92మోటార్ సైకిళు ,08ఆటోలు,60 క్వార్టర్ బాటిళ్లు,07 బీర్ బాటిళ్లు స్వాధీనం.

## జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్.

**పల్లె వెలుగు నంద్యాల.** నేటి తెల్లవారుజామున శాంతిభద్రతల పరిరక్షణ నేరం నియంత్రణలో భాగంగా జిల్లాలోని అన్ని సబ్ డివిజన్లలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు అన్ని సబ్ డివిజన్ల పోలీస్ అధికారుల సూచనలతో క్రింద కనపరిచిన ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు వారి సిబ్బంది సహాయంతో విస్త ృతంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది.

**కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ వివరాలు.**

1.నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని పోన్నాపురం కాలనీ నందు ఇన్స్పెక్టర్ క ృష?య్య ఎస్సై గంగ యాదవ్ ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 06 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. 2.ఆత్మకూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కురుకుంద గ్రామం నందు ఇన్స్పెక్టర్ రాము ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని పది మోటర్ సైకిల్ 14 క్వాటర్ బాటిల్లును స్వాధీనం చేసుకోవడం జరిగింది. 3.ఆత్మకూరు రూరల్ సర్కిల్ పాములపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో జూటూరు గ్రామం నందు ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి మరియు సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 09 మోటార్ సైకిల్లు,31 క్వాటర్ బాటిళ్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

4.నందికొట్కూరు యూపీఎస్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణంలోని జగనన్న కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు రికార్డులు లేని 10 బైక్‌లు మరియు 02 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. 5.నందికొట్కూరు రూరల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం మరియు జూపాడుబంగ్లా ఎస్ఐ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మండ్లెం గ్రామం, జూపాడుబంగ్లో మండలం నందు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన రికార్డులు లేని 15 బైక్‌లు మరియు 15 (180 మి.లీ) మరియు 7 బీర్లు, మొత్తం 22 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు, కేసు నమోదు చేస్తున్నారు. 6.ఆళ్లగడ్డ సబ్ డివిజన్ కోవెలకుంట్ల సర్కిల్ సంజామల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆకుమల్ల గ్రామం నందు ఇన్స్పెక్టర్ హనుమంతు నాయక్ సబ్ ఇన్స్పెక్టర్ రమణయ్య ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 12 మోటార్ సైకిల్ 06 ఆటోలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. 7.రుద్రవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని నరసాపురం గ్రామం నందు ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 21 మోటార్ సైకిలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. 8.డోన్ సబ్ డివిజన్ బేతంచెర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గల బుగ్గానిపల్లె గ్రామం నందు ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు వారి సిబ్బంది సహాయంతో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 06 మోటర్ సైకిళ్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందరరేగా రౌడీ షీటర్లు, అనుమానితులు, నేర చరిత్ర గల వారి ఇల్లులను క్షుణ?ంగా పోలీసులు తనిఖీ చేశారు .అనుమానితుల వేలిముద్రలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పరిశీలించడం జరిగింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసుల హెచ్చరికలు జారీ చేశారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాలు, పోక్సో చట్టం, చైల్డ్ మ్యారేజెస్, మాదకద్రవ్యాలు వాటి వల్ల కలిగే నష్టాలు, రోడ్డు భద్రత, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, శక్తి యాప్ వల్ల ప్రయోజనాలు టోల్ ఫ్రీ నంబర్ లపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి, అనుమానితుల గురించి, ప్రజలు డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు. “నేర నియంత్రణ కోసం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్స్ నిరంతరం జరుగుతాయి. ప్రజలు పోలీసులకు సహకరించాలి. చట్టాన్ని ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం” అని తెలిపారు.



## అమ్మవారి వేషధారణలో గంగమ్మ తల్లికి రజకుల బోనాలు



**దొర్నిపాడు జూలై 13 పల్లె వెలుగు న్యూస్** మండల కేంద్రమైనదొర్నిపాడు గ్రామానికి చెందిన రజక సోదరులు గ్రామ పొలిమేరలో ఏర్పాటు చేసుకున్న గంగమ్మ తల్లికి ఆదివారం భక్తిశ్రద్ధలతో రజక మహిళలు బోనాలు వండి అమ్మవారి వేశదారణలనడుమ డప్పు వాయిద్యాలతో గంగమ్మ తల్లి అమ్మవారికి బోనాలతో బయలుదేరారు, ప్రతి సంవత్సరము అమ్మవారికి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయతీగావస్తున్న పండుగవేడుకలు జరుపుకుంటున్నామని రజక సోదరులు తెలిపారు, ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గ్రామ పెద్దలు, ప్రజలు, స్థలదాతల సహకారంతో రెండు సంవత్సరాల క్రితం గంగమ్మ గుడి నిర్మించుకొని అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నామన్నారు, అందులో భాగంగానే ఆదివారం అమ్మవారికి బోనాలు బండి సమ ృద్ధిగా సకాలంలో వర్షాలు పడి బంగారు పంటలు పండి రైతులందరూ పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారి నీ వేడుకుంటున్నట్లు వారు తెలిపారు రజకసోదరులందరము ఏకమై మొక్కులుతీర్చుకుంటున్నామన్నారు, ఈ కార్యక్రమంలో కులమతాలకు అతీతంగా ప్రజలు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందితీర్థ ప్రసాదములను స్వీకరించినట్లు వారు తెలిపారు



## రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థి సాయి తేజ యాదవ్ కు ఐఐఐటి లో సీటు.

### మూడు ప్రతిభ అవార్డ్స్ (షైనీ స్టార్స్) సాధించిన రుద్రవరం ఆదర్శ పాఠశాల :......ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు .



**రుద్రవరం. పల్లె వెలుగు :** రుద్రవరం ఆదర్శ పాఠశాలకు చెందిన సాయి తేజ యాదవ్ అనే విద్యార్థి ఐఐఐటి ఒంగోల్ లో సీటు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు ఆదివారం తెలిపారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ %ొ%. గత విద్యా సంవత్సరం 2024 -2025 పదవ తరగతి ఫలితాలలో 570/600 మార్కులు సాధించి సాయి తేజ అనే విద్యార్థి తన ప్రతిభను చాటాడని తెలిపారు. ఆదే విధంగా మూడు షైనీ అవార్డ్స్ (ప్రతీభ) కూడా మన పాఠశాల సాధించింది అని అన్నారు.ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థి సాయి తేజ యాదవ్ ను, ప్రతిభ అవార్డ్స్ సాధించిన సంధ్య రాణి, సాంబ శివ నాయక్ నీ కూడా ప్రశంసిం చారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. ఇంతటి ఘన విజయానికి నిత్యము క ృషి చేసిన సాయి ని, ప్రోత్సహించిన తల్లితండ్రులను,మా ఉపాధ్యా యులను అభినందించారు. ఇలాంటి విద్యార్థి పాఠశాలకే ఆదర్శం అని హర్షం వ్యక్తం చేశారు.

## అపర చాణక్యుడు ఈ బషీర్ అహ్మద్

### రుద్రవరం ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయునికి ఇంగ్లీష్ లో పీ హెచ్ డీ



**రుద్రవరం పల్లె వెలుగు :** రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు అయిన బషీర్ అహ్మద్ ఇప్పుడు పరిశోధకుడు అయి పి హెచ్ డీ. డిగ్రీ అవార్డుకు అర్హత సాధించినట్లు ప్రకటించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ద్వారా ఇంగ్లీష్ లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పి హెచ్ డీ.) అవార్డుకు అర్హత సాధించినట్లు ప్రకటించారు.ప్రొఫెసర్ రత్న మణి ఆధ్వర్యంలో “ ఎంప్లయింగ్ పీర్ టు పీర్ లెర్నింగ్ అండ్ రిమోట్ ఆన్లైన్ టీచింగ్ లెర్నింగ్ టూల్స్, టూ ఇంప్రూవ్ రైటింగ్ స్కిల్స్ అమాంగ్ ద,అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ స్టూడెంట్స్ అనే టాపిక్ పైన పనిచేశారు. అతను పి హెచ్ డి. ప్రోగ్రామ్ సమయంలో16 జర్నల్స్‌లో ఇండెక్స్ చేయబడిన పరిశోధనా పత్రాలను ప్రచురించారు. అతను వివిధ అంతర్జాతీయ సమావేశాలలో పరిశోధనా పత్రాలను సమర్పించారు. తన పి హెచ్ డి ప్రోగ్రామ్ సమయంలో కూడా అనేక మందికి ఇన్స్పైర్ అయ్యారని చెప్పవచ్చు.ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు మరియు ఉపాధ్యాయ బ ృందం, నాయకులూ,పుర ప్రముఖులు అందరూ అభినందించారు. అతనికి రాబోయే ఉజ్వల భవిష్యత్తును అందరూ కోరుకున్నారు..

# తల్లిదండ్రుల అభిప్రాయం సేకరించకుండానే ప్రభుత్వ అధికారులు నిర్ణయం.





**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ కలెక్టర్, డిఇఓ ఏపిసి ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పార్నపల్లెకు మార్చబడినది. పిల్లలేక తల్లిదండ్రుల అభిప్రాయం లేకుండా ఈ విధంగా నిర?యం తీసుకోవటం ఎంతవరకు కరెక్ట్ అని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.రేపటినుండి అనగా 14వ తేదీ జూలై నెల 2025.నుండి - ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు పార్నపల్లిలో గల ప్రభాత్ కళాశాల యందు విద్యాభ్యాసం కొనసాగుతుందని చెప్పారు. ఒకసారి గా ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మార్పు జరిగిందని, ఈ విషయాన్ని స్కూలు యాజమాన్యం పిల్లల యొక్క తల్లిదండ్రులకు ఒక చిన్న మెసేజ్ ను పంపించకుండా, ఉన్నట్లుండి ఇలా మారుస్తే పిల్ల యొక్క ట్రాన్స్ఫర్ట్ విషయంలో కొంత ఇబ్బంది కలుగుతున్న విషయం వాస్తవం. అయితే సంబంధిత విద్యాశాఖ అధికారులు పిల్లల యొక్క తల్లిదండ్రుల అభిప్రాయం సేకరించకుండా ఏకకాలంలో మార్చటం కొంచెం ఇబ్బందికి గురిచేశారు. కొన్ని గ్రామాల నుంచి వచ్చే పిల్లలకి ఎలా వారి ప్రయాణం అనే విషయాన్ని తల్లిదండ్రులతో చర్చించకుండా రేపటి నుండే కొనసాగించడం కొంచెం బాధాకరం అని తల్లిదండ్రుల యొక్క అభిప్రాయాన్ని స్కూలు యొక్క ఉపాధ్యాయులకు తెలియజేశారు. ముఖ్యంగా బస్సు సౌకర్యం దాదాపు 600 పిల్లలకి మూడు బస్సులు కేటాయించడం మరి పలు ప్రాంతాల నుంచి వచ్చే పిల్లలకు అసౌకర్యానికి గురి అయ్యే పరిస్థితి ఏర్పడింది. సంబంధిత ఉన్నత అధికారులు వారికి తగ్గట్టుగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి పిల్లలకి అసౌకర్యం కలిగించకుండా వారి సౌలభ్యంగా సౌకర్యవంతంగా కొనసాగించాలని పిల్లల,తల్లిదండ్రులు కోరడమైనది. కనీసం పిల్లల యొక్క తల్లిదండ్రులను ఉన్నత అధికారులు కలవకుండా ఈ నిర?యాన్ని తీసుకోవటం ఎంతవరకు సబబు అని ఒక ప్రశ్నగా మిగిలినది. ఈ విషయాన్ని చర్చించుటకు కనీసం తల్లిదండ్రులకు రెండు రోజులు గడువు ఇవ్వకుండా ఎలామార్చటం అనేది తల్లిదండ్రులకు ఆశ్చర్యాన్ని నింపినది. ఉన్నత అధికారులు తల్లిదండ్రుల యొక్క అనుమతి లేకుండా ఈ విధంగా నిర?యం తీసుకోవటం ఎంతవరకు సబబు అనిపిస్తుందో ఒక ప్రశ్నగా మిగిలింది.

## సినీ హాస్యనటుడు పద్మశ్రీ కోటా ఇకలేడు.



గవర్నమెంట్ హాస్పిటల్లో నేలమీద పడుకున్న పదిమంది రోగులలో ఒకడిగా పడు కోవాలి ఒకేనా అంటే. ఇదే సినిమాలో పవర్ ఫుల్ పొలిటీషియన్ గా పాత్ర ఇచ్చారు అప్పుడు అడగలేదే ఇలా అని అడిగారుట కోట శ్రీనివాసరావు .ఇది నటనకి ఆయనిచ్చే గౌరవం. ఇదిపాత్రకి ఆయనిచ్చే మర్యాద. గణేష్ సినిమాలో పవరూ్ఫల్ పొలిటీషియన్ సాంబశివుడు గుర్తున్నాడా. గుండుకి విగ్గు, భయంకరంగా ఉండే కన్నుతో తెలంగాణా యాసలో సినిమా మొత్తాన్నీ చితక్కొట్టి వదిలి పెడతాడు. చూసే మనకి వీడు కనిపిస్తే చంపేయాలి అనేంత కసి ను పెంచుతాడు ఇది కదా నటన అంటే ప్రేక్షకులు తన్మయమైయిపోయి ఇదంతా సినిమా అనేది అది. ఆపాత్రధారి చూసే ప్రేక్షకుడు మర్చిపోతే కరెక్ట్ గా కనెక్ట్ అయినట్టు. గణేష్ సినిమాలో హెల్త్ మినిష్టర్ సాంబ శివుడుగా అదిరే డైలాగ్స్ తనవి. నేను యాభైకోట్ల కుంభకోణం చేశినా, కాదంటలే నాకైతే చార్మినార్కున్నంత హిస్టరి నాకున్నది మల్ల అంటాడు.నిజమే కోటహిస్టరీ మామూలుగా వుండదు. అసలు తమ్మీ అనేమాట ఎక్కడ విన్నా గుర్తుకి వచ్చేది కోట. ఖండిస్తున్నా గాయం సినిమాలో డైలాగ్ ఇప్పటికీ వినిపిస్తుంది. కోటలో నటనని ఈవీవీ సత్యనారాయణ చూపించిన విధానం హైలెట్. విలనిజానికి పరాకాష్ట “ఆమె” సినిమాలో తన ప్రతిభకి వేలెత్తి విమర్శించే అవకాశం ఇవ్వని నటుడు. నలభై ఏళ్లపాటు అందర్నీ అలరించి విశ్రాంతి అనేసిన కోట శ్రీనివాసరావు. పద్మశ్రీ తాడి మట్టయ్యా ఇక సెలవయ్యా. ఆయన ఆత్మ శాంతించాలని కోరుతూ.... సెలవ్.

# తెలుగు గంగా కాలువలోకి దూసుకెళ్లిన ట్యాంకర్



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లి గ్రామ సమీపంలోని తెలుగు గంగా కాలువలోకి ఆయిల్ ట్యాంకర్ దూసుకెళ్లింది. ఆదివారం స్థానికుల వివరాల మేరకు.. శనివారం అర్ధరాత్రి కర్నూలు నుంచి విశాఖపట్నం వెళ్లే ఆయిల్ ట్యాంకర్ ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించబోయి ప్రమాదవశాత్తు అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లిందన్నారు. దీంతో ట్యాంక్ భాగం విడిపోయిందని తెలిపారు. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో, పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనపై మహానంది ఎస్సై ఎన్ రామ్మోహన్ రెడ్డి విచారణ చేపట్టారు. ఈ సమాచారం తెలుసుకున్న నంద్యాల తెలుగు గంగా ఇన్చార్జి ఏఈ రమేష్ బాబు సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని పరిసరాలను పరిశీలించారు. కర్నూల్లో క్రేన్ల సహాయంతో వాహనాలు బయటికి తీసే వారికి సమాచారం ఇచ్చామన్నారు. ఆయిల్ ట్యాంకర్ వాహనాన్ని తీసిన వెంటనే నీరు వదిలేటట్టు చర్యలు తీసుకుంటామన్నారు.



# ఆంధ్రాలో ఆడబిడ్డలకు రక్షణ ఉందా?

## వైయస్సార్ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి డాక్టర్ శశికళా రెడ్డి

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నట్లు?

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 13:** ఆంధ్ర రాష్ట్రంలో ఆడపిల్లలకు రక్షణ కరువైందని వైయస్సార్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శశికళా రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం నాడు బండి ఆత్మకూరులో ఆమె మాట్లాడుతూ రెండు రోజుల క్రితం క ృషా? జిల్లా ప్రధమ మహిళ, జిల్లా పరిషత్ చైర్మన్ అయిన ఉప్పాల హారిక అనే బీసీ మహిళ పట్ల అత్యంత దారుణంగా కర్రలతో రాళ్లతో దాడి చేయడం జరిగిందని అన్నారు. నాగవరపాడు దగ్గర వారంతా గుడివాడకు బాబు సూరిటీ - మోసం గ్యారంటీ, ప్రోగ్రామ్ కు వెళుతూ ఉంటే వారిని అడ్డగించి వారి కారు గుడివాడ వైపుకు తిప్పుకున్నా, వారిని వదలకుండా గంటన్నరసేపు నిర్బంధించి చంపేయండి అంటూ నినాదాలు చేసి రాళ్లతో కర్రలతో దాడి చేయడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. ఇదేనా మీ ప్రభుత్వం అంటూ కూడా ఆమె ప్రశ్నించారు. ఆడపిల్లల పట్ల మహిళల పట్ల దాడి చేస్తే వాళ్ళ మక్కులు విరగగొడతామంటున్న ఉపన్యాసాలిస్తున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఇప్పుడు ఎక్కడ ఉన్నారని అన్నారు. మహిళలని గౌరవించే ప్రభుత్వం మాది అంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పుడు ఏమయ్యారని, ఉప్పల హారిక మీద దాడి చేసిన వారిని శిక్షించడానికి సిద్ధంగా ఉన్నారా? అలా అయితే వారిని కఠినంగా శిక్షించండి, మహిళలను గౌరవిస్తున్నాము ప్రాధాన్యత ఇస్తున్నామని అంటే, ఎవరైతే దాడి చేశారో వారిని కఠినంగా శిక్షించాలని వైయస్సార్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. నెల రోజుల నుండి కాకినాడ జిజిహెచ్ లో పారామెడికల్ స్టూడెంట్ లు అయిన ఎమ్మెల్సీ,బీఎల్సీ లాంటి కోర్సులు చేస్తున్న పిల్లలు నెల రోజుల నుండి ల్యాబ్ అటెండెంటు,మైక్రో బయాలజీ అటెండెంట్ లు కలిసి అమ్మాయిల శరీర భాగాన్ని కెమెరాలతో బంధించి వారిని సింగిల్ వి పాయింట్ వ్యూ లో వాట్సాప్ లో పెట్టి వారిని వేదించారని శశికలారెడ్డి ఆరోపించారు. విద్యార్థినులను బ్లాక్ మెయిల్ చేసే విధంగా ప్రవర్తించారని ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయి అంటే? ఆడపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించే దుర్మార్గుల పట్ల ప్రభుత్వం సరియైన చర్యలు తీసుకపోవడమే ప్రధాన కారణం అని అన్నారు. మహిళల మీద ఎవరైతే దాడి చేయాలని అనుకుంటున్నారో, మహిళల పట్ల దుశ్చర్య కు పాల్పడుతున్నారో, అటువంటివారిని ప్రభుత్వం కంట్రోల్ చేయలేక పోతుంది కాబట్టి ఇలాంటి దుశ్చర్యలు జరుగుతూ ఉన్నాయని అన్నారు. గుండ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో అమ్మాయిలకు సంబంధించిన హాస్టలు, బాత్రూంలలో కెమెరాలు పెట్టార ని స్టూడెంట్లు ఫిర్యాదు చేస్తే, సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్కడ కెమెరాలు లేవని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. కానీ అక్కడ ఆడపిల్లలు అందరూ ప్రిన్సిపాల్ హాస్టల్ వార్డెన్ కెమెరాలు పెట్టడం జరిగిందని గట్టిగా చెప్పడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి మహిళల రక్షణ కొరకు రాష్ట్ర హోంశాఖ మంత్రి, ప్రభుత్వం ప్రత్యేక ద ృష్టి



సారించాలని ఆమె డిమాండ్ చేశారు. ఇలాంటి దుశ్చర్యలు ఎవరికి మంచిది కాదని, మహిళల పట్ల దుర్మార్గంగా దారుణంగా అసభ్యంగా ప్రవర్తిస్తున్న వ్యక్తుల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ శశికళా రెడ్డి విజ్ఞప్తి చేశారు

# నేటి నుండి తెల్ల పశువులకు లంపి వ్యాధి టీకాలు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 13 :** బండి ఆత్మకూరు మండలంలో సోమవారం నుండి అన్ని గ్రామంలో తెల్ల పశువులకు లంపి వ్యాధి నిరోధక టీకాలు వేయనున్నట్లు పశు వైద్యాధికారి అనూష తెలిపారు. ఇది పశువులలో చర్మంపై గడ్డలు పుండ్లు ఏర్పడే వైరల్ వ్యాధి. ఈ వ్యాధి సోకిన పశువుల చర్మంపై గడ్డలు పండ్లు ఏర్పడి బాధాకరంగా ఉంటాయి. మరణాల రేటు సాధారణంగా తక్కువగా ఉన్నప్పటికీ పరిస్థితి కోల్పోవడం పాల ఉత్పత్తి తగ్గడం, గర్భస్రావాలు, వందత్వం, మరియు దెబ్బతిన్న చర్మం వల్ల ఆర్థిక నష్టం సంభవిస్తుంది. ఈ కారక వైరస్ ప్రధానంగా కొన్ని రకాల ఈగలు దోమలు పేలు వంటి రక్తాన్ని తినే కీటకాల ద్వారా వ్యాపిస్తున్నట్లు తెలుస్తోంది. లంపి స్కిన్ డిసీస్ వైరస్ కాప్రే ఫాక్స్ వైరస్ పొక్సరిడే కుటుంబానికి చెందినది. ఇది షీఫ్ పాక్స్ వైరస్ మరియు గో టు ఫాక్స్ వైరస్ లకు దగ్గర సంబంధం కలిగి ఉంటుంది. వ్యాధి నివారణకు లంపీ చర్మవ్యాధికి వ్యతిరేకంగా టీకాలు వేయడం అత్యంత ప్రభావవంతమైన చర్య. టీకాలు రోగ నిరోధక శక్తిని పెంచి వ్యాధిసోక కుండా లేదా తీవ్రతను తగ్గిస్తాయి. కీటక నియంత్రణ పశువులు దోమలు, ఈగలు, పేలు, మరియు ఇతర కీటకాల నుండి రక్షించడానికి చర్యలు చేపట్టాలి పశువులపాకను పరిశుభ్రంగా ఉంచడం ఈగలు మరియు దోమలను తరిమేసే మందులను ఉపయోగించడం ద్వారా కీటకాల బెడదను తగ్గించవచ్చు. వ్యాధి సోకిన పశువులను ఇతర ఆరోగ్యకరమైన పశువుల నుండి వేరుగా ఉంచాలి. వేరు చేసిన పశు వులకు నేరుగా మేత నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలి. వ్యాధి సోకిన పశువులను వేరుగా ఉంచడం ద్వారా వ్యాధి అరికట్టవచ్చు. ఈ వ్యాధి సోకకుండా ముందు జాగ్రత్త చర్యగా గ్రామాలలో వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నారని రైతులుకి అవకాశాన్ని వినియోగించుకోవాలని పశువైద్యాధికారులు సూచిస్తున్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు.

## ఎస్సై ఎన్. రామ్మోహన్ రెడ్డి.



**మహానంది, పల్లె వెలుగు** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని మహానంది ఎస్ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని ఆంజనేయ పురం చెక్పోస్ట్ వద్ద ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో వాహనాలకు సంబంధించి సరైన ధ్రువ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్లు లేని పలువురికి జరిమానాలు విధించినట్లు తెలిపారు. ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి క్షేమంగా గమ్యం చేయాలన్నారు. వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించి, వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు, లైసెన్సులు కలిగి ఉండాలని,ఫోర్ వీల్ వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని, లేని యెడల జరిమానాలు విధిస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడప రాదని, త్రిబుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన, వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది చంద్రశేఖర్, హుసేని, వెంకటేశ్వర్లు, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.



# మేడ్చల్ జిల్లా కీసర మండల్ లోని చేర్యాల గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ విషయం లో అన్యాయం జరిగిందని చలో పాదయాత్ర చేపట్టిన బక్కని కుమార్ .

**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అన్న మీరే మాకు దిక్కు అంటూ బయలుదేరిన.**
**చీర్యాల గ్రామ డబల్ బెడ్ రూమ్ లబ్ది పొందని బాధితులు**






**కీసర జులై 13 పల్లె వెలుగు దినపత్రిక** కీసరమండల చీర్యాల గ్రామంలో మా డబుల్ బెడ్రూం ఇండ్లను గతపాలకులు ఇదివరకే ఇండ్లు, భూములు ఉన్నవారికి ఇచ్చి మాకు న్యాయం చేస్తామని నమ్మించి ఇంతవరకు ఎలాంటి ప్రత్యామ్నాయం చూపలేదు. 12/02/2025 రోజున గౌరవనీయులు పట్నం మహేందర్ రెడ్డి అన్న, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్న, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అన్నగార్ల సమక్షంలో కీసరమండల తాశీల్ధార్ అశోక్ కుమార్ గారికి డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టగా మిగిలిన కాళీ స్థలంలో సర్వేచేసి తక్షణమే వివరాలు అందిస్తే మోసపోయిన 21మంది బాధిత లబ్ధిదారులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వగా నాలుగు నెలలు గడిచినా కీసరమండల తాశీల్ధార్ అశోకుమార్ గారు ఎలాంటి చొరవ చూపలేదు. అలాగే 21మంది బాధిత లబ్ధిదారులపై అక్రమకేసును వెంటనే తొలగించాలని, జిల్లా కోర్ట్ లో శురిటీలు 50వేలు భరించే స్తోమత మావద్ద లేదని సవినయంగా తెలియజేస్తున్నాము. కనుక రేవంత్ అన్నా మీరే మమ్ములను ఆదుకోవాలని కోరుతు ఆదివారం ఉదయం 6 గంటలనుంచి 10కిలోమీటర్ల పాదయాత్రగా చీర్యాల గట్టుమైసమ్మ దేవాలయం నుంచి శ్రీ.రామలింగేశ్వర స్వామి దేవాలయం కీసరగుట్ట వరకు కాలినడకన వచ్చి వేడుకుంటున్నాము. ఈకార్యక్రమంలో బక్కని కుమార్ జేకే, డబుల్ బెడ్రూమ్ ఇండ్ల భాదితులు పాల్గొన్నారు



# 11వ వార్డ్ లో సుపరిపాలనలో తొలి అడుగు.

## స్థానిక టీడీపీ నాయకులతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను తెలియజేసిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక 11వ వార్డ్ లో ఈరోజు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం 11వ వార్డ్ టిడిపి ఇంచార్జి మాజీ కౌన్సిలర్ షేక్ హనీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికి తిరిగి ఈ సంవత్సర కాలంలో ప్రభుత్వం చేసిన అభివ ృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందజేసి వారి వద్ద నుండి సలహాలు సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికి టీడీపీ అనే కార్యక్రమం ద్వారా నంద్యాల ప్రజలతో నేరుగా కలుసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివ ృద్ధిని తెలియజేయడం జరిగిందన్నారు. చంద్రన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అదుతేంగా చేరువయ్యాయని, ఇచ్చిన హామీను సమర్థవంతంగా అమలు చేస్తున్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి వార్డు ప్రజలు తమ పూర్తి మద్దతు అందించి ధన్యవాదాలు తెలిపారు . గతంలో నంద్యాల ప్రజలకు ఎదురైన సమస్యలు ఇప్పుడిప్పుడే పరిష్కారమవుతున్నాయని, చంద్రన్న ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం క ృషి చేస్తుందన్న నమ్మకం ప్రతి కుటుంబంలో కనిపిస్తోందని, కూటమి ప్రభుత్వాన్ని మరియు రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని ఆదరిస్తున్న ప్రజలందరికి క ృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు టిడిపి ఇన్చార్జ్ మాజీ కౌన్సిలర్ షేక్ హనీఫ్ పాటు టిడిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో గోటి కోటి తలంబ్రాల విత్తనాలకు ప్రత్యేక పూజలు

**భూపాలపల్లి జులై 13 పల్లె వెలుగు ప్రతినిధి:** భద్రాచల సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించే విషయం తెలిసిందే. 2026 శ్రీరామనవమి స్వామివారి కళ్యాణ మహోత్సవంలో వినియోగించే కోటి గోటి తలంబ్రాల తయారీకి జయశంకర్ భూపాలపల్లి జిల్లా శ్రీరామదాసు భక్త మండలి వారు ఆదివారం వేదబ్రాహ్మణుల మంత్రోచ్ఛారణల మధ్య ధాన్యానికి పూజలు నిర్వహించి కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. ఈ ధాన్యాన్ని రామదాసు తిరుపతమ్మ-తిరుపతి దంపతులు వారి స్వంత క్షేత్రంలో పలుమార్లు పూజలు నిర్వహించి పండిస్తారు. ఇలా పండించిన ధాన్యాన్ని భక్తుల సహకారంతో అత్యంత భక్తిశ్రద్ధలతో గోటితో ఒలిపించి సీతారాముల కల్యాణానికి వినియోగిస్తారు ఈ కార్యక్రమాన్ని 9 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని రామదాసు తిరుపతి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు భక్తులు పాల్గొన్నారు.



# నూతన కమిటీని అభినందించిన గణపురం ఫోటోగ్రాఫర్లు

**భూపాలపల్లి జూలై 13 పల్లె వెలుగు ప్రతినిధి:** ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో 110 ఓట్లతో గెలుపొందిన అధ్యక్షులు రగోత్తం ప్రధాన కార్యదర్శిగా కనుకుల శివ, కోశాధికారిగా ఎల్దండి రాకేష్ లు ఎన్నిక కాగా వారిని గణపురం హనుమాన్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మదార్, మోరే రాజు, కార్యదర్శి ఇంజపెల్లి కిరణ్, అభినందించారు.



# శ్రీశైలంలో ఈ వారము ఉచిత స్పర్శ దర్శనం నిలుపుదల



**పల్లె వెలుగు శ్రీశైలం...** గత ఆరు రోజులుగా శ్రీశైలం జలాశయము పూర్తిస్థాయిలో నిండిన కారణంగాను మరియు శ్రీశైలం ఆనకట్ట గేట్లు తెరిచినందున గత రెండు రోజులుగా భక్తుల రద్దీ క్షేత్రానికి అధికంగా ఉంది. ఈ రద్దీ వారం అంతా కూడా కొనసాగే అవకాశం ఉంది. భక్తుల రద్దీని ద ృష్టిలో ఉంచుకొని ఈ వారంలో మంగళవారం నుండి శుక్రవారం వరకు కల్పించబడే ఉచిత స్పర్శ దర్శనము నిలుపుదల చేయబడింది. రానున్న మంగళవారం 15 తేదీ నుండి 18 వ తేదీ వరకు మధ్యాహ్నవేళలో కల్పించే ఉచిత స్పర్శ దర్శనానికి అవకాశం ఉండదు. స్పర్శ దర్శనం క్యూ లైన్ లోని భక్తులందరికీ కూడా శ్రీ స్వామి అమ్మవార్ల అలంకార దర్శనము మాత్రమే కల్పించడం జరుగుతుంది. ఆ భక్తుల రద్దీని ద ృష్టిలో ఉంచుకొని మరియు భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనాన్ని కల్పించాలనే ఉద్దేశంతో ఈ వారంలో ఉచిత స్పర్శ దర్శనం నిలువుదల చేయబడింది. శ్రీశైలం వచ్చు భక్తులు ఈ మార్పును గమనించవలసినదిగా తెలియజేస్తున్నాము.

# అభివృద్ధి ని చూసి ఓర్వలేక జైపాల్ యాదవ్ ది రాక్షస ఆనందము

## కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి

కల్వకుర్తి జూలై 13 (పల్లె వెలుగు దినపత్రిక) కల్వకుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక రాక్షస ఆనందంలో జైపాల్ యాదవ్ ఎం మాట్లాడుతున్నాడో ఆయనకే అర్థం కావడం లేదు...బి ఆయన మూడుసార్లు శాసనసభ సభ్యుడిగా ఉన్నాడు అది అధికార పార్టీలో తెలుగుదేశం టిఆర్ఎస్ లో ఉన్న, నియోజకవర్గం భవిష్యత్ తరాలకు కావలసిన పనులు ఏమిటి అని తెలుసుకోలేని అజ్ఞానిగా మిగిలిపోయాడు...బి అందుకే 2023 ఎన్నికల్లో ఆయనకు మూడో స్థానానికి పరిమితం చేశారు ప్రస్తుత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథంలో చేస్తున్న కోట్ల రూపాయల అభివృద్ధి పనులు తనను ప్రజలు మర్చిపోతరానికి అనుకోని అప్పుడు అప్పుడు నియోజకవర్గంలోకి వచ్చి ప్రెస్ మీటింగ్ పెట్టి ఉపన్యాసాలు ఇచ్చి వెళ్ళాడు.. కానీ ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి, నిన్న ప్రెస్మీట్లో వంద పడకల హాస్పిటల్ తానే మంజూరు చేయించాను అని అంటున్నాడు, ఆది ఎన్నికల 10 రోజుల నోటిఫికేషన్ ముందు అనంధికారిక జీవో కాకుండా బిఆర్ఎస్ పార్టీ జీవో గా ఒకటి సృష్టించి అప్పటి మంత్రి హరీష్ రావు తో కొబ్బరికాయలు కొట్టించి ప్రజలను మోసం చేసాడు కానీ ఫైనాన్షియల్ డిపార్ట్మెంట్ క్లియరెన్స్ ఇచ్చిన జీవో లే లేవని ఆది ప్రజలకు చూపించాలి కానీ నేడు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఇప్పుడు ఏ ఎన్నికలు లేకున్న అభివృద్ధి ని ఆకాంక్షిస్తూ ఆర్థిక శాఖ క్లియరెన్స్ తో టెండర్ కూడా పూర్తి చేయించి శంకుస్థాపన చేయించారు ఇదే కాంగ్రెస్ పార్టీ నిదర్శనం..బి

కల్వకుర్తిలో జరుగుతున్న అభివృద్ధి గడిచిన 18 నెలల్లోనే బీటీ రోడ్లు బ్రిడ్జిలు గ్రామాలలో ఇందిరమ్మ గృహాలు రేషన్ కార్డుల పంపిణీ మరియు సన్న బియ్యం పంపిణీ గ్రామాల్లో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు, కళ్ళుండి చూడలేని కాబోదులుగా వ్యవహరిస్తూ బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనము..బిజైపాల్ యాదవ్ కాంగ్రెస్ న్ విమర్శించడం కాదు బిఆర్ఎస్ లో తన స్థానము పదిలం కోసం ప్రయత్నించుకో కానీ అనవసరంగా అభివృద్ధికి



అడ్డుతగలకుండా తన గౌరవాన్ని కాపాడుకోవాలని సూచించారు

# వికలాంగులకు ఉచిత నిత్యవసర సరుకులు పంపిణీ.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలోని స్థానిక వికలాంగ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీవో హెూం నందు 30 మంది నిరుపేద వికలాంగులకు ఈ నెలకు సరిపడే ఉచిత నిత్యవసరం సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా చార్టెడ్ అకౌంటెంట్ శ్యామ్ ఎన్జీవో సామాజిక కార్యకర్త నారాయణ చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ వికలాంగులు చేయూతని అందిస్తే వారు విద్యలోనూ, క్రీడల లోను, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వారు చాలామంది ఉన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని మనం మన జీవితంలో ఉన్నత శిఖరాలకు సమాజంలో గౌరవంగా జీవించే అవకాశం ఉన్నదని అన్నారు . ప్రతి నెల నిరుపేద వికలాంగులకు నిత్యవసరం సరుకులు పంపిణీ చేయడానికి తాము కృషి చేస్తామని నంద్యాల జిల్లా వికలాంగులు ఉద్యోగస్తులు సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిజేబుల్ రైట్స్ వెలేరే అసోసియేషన్ అధ్యక్షులు మస్తాన్ వలి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో వికలాంగుల మూడు చక్రాలు సైకిల్ చాలా మూలన పడి ఉన్నాయని, వాటిని మరమ్మతులు చేసి అర్హులైన వికలాంగులకు అందజేయాలని కలెక్టర్ కి కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వికలాంగ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం సెక్రటరీ జహీరుద్దీన్, స్పందన బ్లైండ్ పీపుల్ వెలేరే అసోసియేషన్ సెక్రెటరీ గుర్రప్ప, నాగేశ్వరరావు, దివాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# వర్షాలు సమృద్ధిగా పడాలని రామాలయంలో ప్రత్యేక పూజలు జరగనున్నాయి

## రామాలయం కమిటీ అధ్యక్షుడు తార్లపల్లి గోవర్ధన్

## ఆలయంలో వరుణ దేవుని పూజ మహెూత్సవం

## గ్రామోత్సవంగా కప్పతల్లి ఆట



భూపాలపల్లి జూలై 13 పల్లె వెలుగు ప్రతినిధి: గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో వర్షాలు సమృద్ధిగా పడాలని వరుణ దేవుని పూజా కార్యక్రమం నిర్వహించాలని ఆలయ కమిటీ నిర?యించింది దీనిలో భాగంగా ఈనెల 15 మంగళవారం ఉదయం 9 గంటలకు రామాలయంలో వరుణ దేవుని పూజా కార్యక్రమం మొదలవుతుందని. వరుణ దేవుని పూజ అనంతరం గ్రామోత్సవంగా కప్పతల్లి ఆటలతో శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి వారు పురవీధులలో ఊరేగింపుగా వస్తారని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో శ్రీరామ భక్తులు ప్రజలు రైతులు మహిళలు పాల్గొనాలని తెలిపారు. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడి పంట దిగుబడి సమృద్ధిగా రావాలని. శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్మిస్తామని ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ అదేవిధంగా ఆలయ కమిటీ సభ్యులు గ్రామ రైతులు భక్తులు కోరుకుంటున్నారని తెలిపారు.

# బోయ వాల్మికులను మోసం చేస్తూన కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు




ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 13 బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని బోయ వాల్మీకి సమితి ఆధ్వర్యంలో ఎమ్మినూరు పట్టణంలోని వాల్మీకి స్థల కమ్యూనిటీ హాల్ నుండి ర్యాలీగా బయలుదేరి సోమప్ప సర్కిల్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సందరరేగా బోయ వాల్మీకి సమితి %దీయా% రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అంజి, శేఖర్ నాయుడు వాల్మీకి వనభోజనా సమితి నాయకులు ,వి జి ఆర్ కొండయ్య , యాపిలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాటలకే పరిమితం అవుతూ బోయ వాల్మీకులకు ఎటువంటి జీవన ఆధారం లేకుండా సామాజిక ఆర్థికంగా వెనుకబడిన బోయలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని అనేక సార్లు ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్న రిజర్వేషన్ కల్పించకుండా వాల్మీకులను మోసం చేస్తూ కాలయాపన చేస్తున్నారని రాష్ట్రంలో ఉన్న బోయలను మభ్యపెట్టి తమ సొంత స్వలాభం కోసం కేవలం ఎన్నికల ముందు మాత్రమే తమ రాజ్యాధికారం కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు, బోయ వాల్మీకులకు అండగా ఉంటామని మాయమాటలు చెప్పి మీకు ఎస్టీ రిజర్వేషన్ కల్పిస్తామని ఓట్లు దండుకుని అధికారం వచ్చిన తర్వాత బోయల వైపు కన్నెత్తి కూడా చూడని పరిస్థితి ఉందని, ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మేము అధికారం వచ్చిన వెంటనే బోయ వాల్మీకులను ఎస్టి జాబితాలో చేరుస్తామని పాదయాత్రలో చెప్పిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నికల ముందు వాగ్దానాలు చేసి అధికారం వచ్చి సంవత్సరం దాటినా కూడా బోయ వాల్మీకులను పట్టించుకోకుండా కాలయాపన చేయడం కూటమి ప్రభుత్వం చేతకాని తనమని మరియు 2019 ఎన్నికల ముందు ప్రధాని మోడీ కర్నూల్ ఎస్ టి బి సి కాలేజీ గ్రౌండ్ నందు నిర్వహించిన సభలో బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని ఇచ్చిన హామీ ప్రకటన లకు మాత్రమే పరిమితం అయ్యాయని కావున ఇటువంటి మోసపూరిత ప్రభుత్వాలను భవిష్యత్తులో గద్దె దింపి ,బోయ వాల్మీకులకు రావాల్సిన హక్కు, ఎస్టీ రిజర్వేషన్ సాధించేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వాల్మీకి నాయకులు బిఎల్ నారాయణ బివిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జెట్టప ,జిల్లా నాయకులు శివరాజు, మహేంద్ర నాయుడు, వివి నాయుడు, నాగరాజు, విష?, వెంకటేష్ ,ఈరన్న తదితరులు పాల్గొన్నారు




# మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్..





భూపాలపల్లి జూలై 13 పల్లె వెలుగు ప్రతినిధి: శాయంపేట మండలం గట్లకానిపర్తి గ్రామంలో వైభవోపేతంగా సాగుతున్న మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా నాయకులు ఆలయంలోకి స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణలో బోనాలకు ఒక ప్రత్యేక స్థానం ఉందని, దేవతలను పూజించేందుకు బోనం ఎత్తే సంప్రదాయం రాష్ట్ర వ్యాప్తంగా ఉందని తెలిపారు. మహంకాళీ అమ్మవారి అనుగ్రహంతో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు.అదేవిధంగా, గట్లకానిపర్తి గ్రామస్తులంతా ఐకమత్యంగా ఉండాలని, గ్రామానికి అవసరమైన అన్ని అభివృద్ధి పనులు చేసేందుకు తన వంతుగా సహకారం ఉంటుందన్నారు.



# బిజెపి దిమ్మెను ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి

## నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు



చారకొండ జూలై13 (పల్లె వెలుగు దినపత్రిక): నాగర్ కర్నూల్ జిల్లాచారకొండ మండలం చంద్రాయన్ పల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ దిమ్మెకు ఉన్నటువంటి జెండా పైపును కొంతమంది దుండగులు ధ్వంసం చేయడం జరిగింది ఈరోజు బిజెపి నాయకులు దిమ్మె వద్దకు చేరుకొని పరిశీలించి చారకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది ప్రజాస్వామ్యంలో ధ్వంసం చేయడం విరుద్ధమని ఇలాంటి దాడులకు పాల్పడిన దుండగులను గుర్తించి అరెస్టు చేసి శిక్షించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చారగొండ మండల అధ్యక్షులు చెలమోనిక ృష? వెంకట్ గౌడ్, కన్నా, చంద్రారెడ్డి, శ్రీను, గోలి రాజు, నోముల శంకర్ గౌడ్, రాము యాదవ్ శరత్, తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు యూరియా పంపిణీ చేసిన మండల వ్యవసాయ అధికారి.



సి బెళగల్ పల్లెవెలుగు జూలై 13 సి బెలగల్ మండలంలోని అన్ని గ్రామాలలో యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి జి .మల్లేష్ కుమార్ తెలియజేశారు. కావున రైతు సోదరులు యూరియా గురించి ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని మరొకసారి ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు మండలంలో దాదాపుగా రైతు సేవా కేంద్రాలలో మరియు ఎరువు దుకాణదారుల రిటైలర్ వద్ద కూడా 238 టన్నుల,(5192 బస్తాల )యూరియా అందుబాటులో ఉందని వ్యవసాయ అధికారి తెలియజేశారు. కొత్తకోట 23, బురాన్ దొడ్డి 10 ,పోలకల్ 25, కొండాపురం12, ముడుమాల 85, సి.బెళగల్ 37, బ్రాహ్మణ దొడ్డి 10 గుండ్రేవుల 8 ,యనగండ్ల 12, కంబదహాలు 16 టన్నులు యూరియా ఉంది.అదేవిధంగా రైతులకు మరియు డీలర్లకు వ్యవసాయ అధికారి తెలియజేస్తూ ఎవరైనా ఎమ్మార్పీ ధరల కన్నా అధికంగా అమ్మినట్లయితే వారి పైన కఠిన చర్యలు తీసుకోబడతాయి అని తెలియజేశారు. అదేవిధంగా రైతులు కూడా ఎక్కువ సంఖ్యలో ఇంట్లో యూరియా బస్తాలను నిల్వ ఉంచుకున్న ఎడల వారి పైన కూడా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అవసర నిమిత్తం మాత్రమే యూరియాను వాడాలని తెలియజేశారు అధిక మొత్తంలో వాడకుండా భూసార పరీక్షల ప్రమాణాల ప్రకారం యూరియా ఎరువులను వాడాల్సిందిగా వ్యవసాయ అధికారి తెలియజేశారు. అంతేకాకుండా ప్రైవేట్ డీలర్స్ వద్ద ఎవరైనా అధిక ధరలకు అమ్మినట్లయితే వ్యవసాయ అధికారికి సమాచారం ఇచ్చినట్లయితే వారి పైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. రైతులు కూడా ఖచ్చితంగా బిల్లు రసీదును పొందవలెనని తెలిపారు. వ్యవసాయ అధికారి కొండాపురం, ముడుమాల మరియు కొత్తకోట గ్రామాలలో పర్యటించి యూరియా బస్తాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారితోపాటు వ్యవసాయ సిబ్బంది ఎంపీఈఓ వెంకటేశ్వర్లు రైతు సోదరులు డీలర్లు పాల్గొన్నారు.

# కోట, నేను ఒకే సినిమాతో కెరీర్ తో ఆరంభించాం: చిరంజీవి

తెలుగు సినీ ఇండస్ట్రీలో ఒక గొప్ప అధ్యాయం ముగిసింది. ప్రముఖ నటుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి కోట శ్రీనివాస రావు (83) జూబ్లీ హిల్స్ లోని తన నివాసంలో కన్నుమూశారు. ఈ వార్త తెలుగు సినీ ప్రేక్షకులను మరియు పరిశ్రమలోని పలువురు సెలెబ్రిటీలను ఆవేదనలో ముంచెత్తింది. మెగాస్టార్ చిరంజీవి ఈ సందరరేగా ఓ భావోద్వేగపూరిత ట్వీట్ ద్వారా తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. "లెజెండరీ యాక్టర్, బహుముఖ ప్రజ్ఞాశాలి కోట శ్రీనివాసరావు గారు ఇక లేరు అనే వార్త ఎంతో కలచివేసింది. 'ప్రాణం ఖరీదు' చిత్రంతో ఆయన, నేను ఒకేసారి సినిమా కెరీర్ ప్రారంభించాం. ఆ తరువాత వందల కొద్దీ సినిమాల్లో ఎన్నెన్నో విభిన్నమైన పాత్రల్లో నటించి, ప్రతి పాత్రని తన విలక్షణ, ప్రత్యేక శైలి తో అలరించి తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు కోట. కామెడీ విలన్, అయినా సీరియస్ విలన్ అయినా, సపోర్టింగ్ క్యారెక్టర్ అయినా, ఆయన పోషించిన ప్రతి పాత్ర ఆయన మాత్రమే చేయగలడు అన్నంత గొప్పగా నటించారు.

# నేడు ప్రజా సమస్య పరిష్కార వేదిక



సి బెళగల్ పల్లెవెలుగు జూలై 13 సి.బెళగల్ మండలంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్య పరిష్కార వేదిక నిర్వహించబడునని తాసిల్దార్ వెంకటలక్ష్మి తెలిపారు ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు పి జి ఆర్ ఎస్ కు అధికారులు తప్పక హాజరు కావాలని తెలిపారు

# బీహార్ లో బంగ్లాదేశీయులకూ ఓటుహక్కు

అసెంబ్లీ ఎన్నికల సంసిద్ధత కోసం బీహార్ లో ఎలక్షన్ కమిషన్ (ఈసీ) చేపట్టిన ఓటర్ జాబితా సవరణ సర్వేలో పలు షాకింగ్ విషయాలు బయటపడుతున్నాయి. బీహార్ లో అక్రమంగా నివాసం ఉంటున్న పలువురు బంగ్లాదేశ్, నేపాల్, మయన్మార్ పౌరులు కూడా ఓటు హక్కు పొందారని తేలింది. ఓటర్ జాబితాలో వారి పేర్లు ఉన్నాయని ఈసీ అధికారులు చెబుతున్నారు. ఆగస్టు 1 నుంచి ఇలాంటి అనర్హుల పేర్లను ఓటర్ జాబితాలో నుంచి తొలగిస్తామని పేర్కొన్నారు.

ఎలక్షన్ కమిషన్ చేపట్టిన ఈ సర్వేపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని, ఈసీ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించాయి.

# వైయస్సార్ నాయకులకు సన్మానాలు




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జులై 13** ఎమ్మిగనూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ని, నందవరం మండలం కన్వీనర్ శివారెడ్డి గౌడ్ ని, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి విరుపాక్షి రెడ్డి ని ఘనంగా సన్మానించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నందవరం మండల యువజన విభాగం యూత్ అధ్యక్షులు పల్లె కొత్తూరి సూర్య ప్రకాష్ రెడ్డి ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ని నందవరం మండలం కన్వీనర్ శివారెడ్డి గౌడ్ ని,రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి విరుపాక్షి రెడ్డి ని శాలువా కప్పి పూలదండల తో ఘనంగా సన్మానించిన నూతనంగా ఎన్నికైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నందవరం మండల యువజన విభాగం యూత్ అధ్యక్షులు పల్లె కొత్తూరి సూర్య ప్రకాష్ రెడ్డి ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుక ,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ గారి,రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ సహకారంతో ఈ పదవి ఇచ్చినందుకు వారికి క ృతజ్ఞతలు తెలియజేస్తూ యూత్ అందరూ ఐక్యతతో ఉండి పార్టీ బలోపేతానికి క ృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె జె.రంగారెడ్డి, వైయస్ఆర్ విద్యార్థి విభాగ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇబ్రహీంపురం ప్రకాష్ రెడ్డి,మిట్ట సోమాపురం సర్పంచ్ నరసింహులు,మిట్ట సోమాపురం రాజు,కనకవీడు బి ఎస్ నాగరాజు, బాపురం ఇంద్రసేనారెడ్డి,జగ్గాపురం బి చిన్న నరసరాజు,రాజశేఖర్, నందవరం మండలం సోషల్ మీడియా అధ్యక్షులు మాచాపురం మోహన్ రెడ్డి, దానము,సత్యన్న తదితరులు పాల్గొన్నారు.

# 22 ఇండ్లకు గాను ఒక కొళాయి

### మా గల్లీ వైపు చూడండి అంటే పనులు అడిగితే పంచాయతీ అధికారులు కుర్చీలకే పరిమితం తాగడానికి నీళ్లు అడిగితే డిప్యూటీ ఎంపీడీఓ దురుసు ప్రవర్తన



**నందవరం పల్లె వెలుగు జులై 13** పంచాయతీ సిబ్బంది,అధికారుల నిర్లక్ష్యం వలన కొన్ని రోజుల క్రితం కొళాయి బంద్ కావడం జరిగింది.అప్పటి నుండి నీరు లేక కోట ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.రెండు రోజుల నుండి కొళాయి మరమతు పనులను అధికారులు చేపట్టారు.వీధి ప్రజలు 22 కుటుంబాలు ఉన్నాము. మాకు ఒక్క కులయి మాత్రమే ఉంది.ఇంకొక కులా ఇవ్వండి అని రెండు రోజులుగా పంచాయతీ సిబ్బందిని,డిప్యూటీ ఎంపీడీవో అని బ్రతిమాలాడుతూ ఉన్నారు.ఆదివారం పైప్లైన్ కొరకు తవ్విన గుంతను మరమ్మతులు చేపట్టకుండానే కాలి గుంతను పూడ్చడం జరిగింది.ఏం తమాషాలు చేస్తున్నారా అంటూ పంచాయతీ అధికారులు వీధి ప్రజలపై దురుసు ప్రవర్తన చేశారు.వాటర్ మెన్ బసవరాజు అయితే వయసులో పెద్దవాళ్ళను కూడా లెక్క చేయకుండా పెద్దవారిని,మహిళలను దూషించారు.డిప్యూటీ ఎంపీడీవో వీధిలో వచ్చిన రోజున రెండు కుళాయిలు ఇస్తామని తెలిపారు.కానీ ఆయన పంచాయతీ అధికారులకు వారికి ఎట్టి పరిస్థితులలో వేరే కులాయి ఇవ్వద్దు అని చెప్పినట్లు వారు తెలిపారు.ఆయన ఫీల్డ్ లోకి రాకపోవడంతో ఫోను ద్వారా అడగగా కోటవీధిని నాశనం లేపారు అంటూ ఆయన కూడా ఫోన్లో చిందులేశారు.కోటవీధిలో అధికారుల పర్మిషన్ లేకుండా ఇంటింటికి ఒక కొళాయి సుమారుగా 20 కులాలను వేరే లైన్ లో వేయించుకోవడం జరిగింది. గ్రామము సుమారుగా 400 పైగా పర్మిషన్ లేకుండా కొలయాలు వేసుకున్నారు.వారిపైన ఈ అధికారి ఏ విధమైనటువంటి చర్య తీసుకోలేదు. మేము ఒక్క కొళాయి అడిగినందుకు మాపై ఇలా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని వీధి ప్రజలు మండిపడ్డారు.మా వీధిలో 22 కుటుంబాలకి కలిసి ఒకే ఒక కొళాయి ఉంది.ఆయన తనిఖీకి వచ్చినప్పుడు మా వీధిని పరిశీలించారు.మా పరిస్థితిని చూసి కూడా ఆయన మర్యాద లేకుండా మాట్లాడటం సరైన పద్ధతి కాదని తెలిపారు.మాపై జరుగుతున్న వీరి ఆగడాలపై చర్యలు తీసుకోవాలని వీధి ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా మహిళల పైన నోరు పారేసుకున్న వాటర్ మాన్ బసవరాజు పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.వీరి పైన చర్యలు తీసుకోకపోతే ఎంపీడీవో ఆఫీసు ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు.అక్కడ న్యాయం జరగకపోతే కలెక్టర్ ద ృష్టికి వెళతామని వీధి ప్రజలు తెలిపారు.

# దేశాయ్ యూత్ తరపున అన్ని గ్రామాలకు సర్పంచు ఎంపీటీసీలకు మేము పోటీ చేస్తాం

### దేశాయి నెట్వర్క్ అధినేత గురు రాజ్



**నందవరం పల్లె వెలుగు జులై 13** దేశాయ్ యూత్ వ్యవస్థాపకులు మరియు దేశాయ్ నెట్వర్క్ ఆధినేత గురురాజ్ దేశాయ్ సంచలన నిర?యం ప్రకటించారు. ఈ రొజు ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుచూ రాబొయే స్థానిక ఎన్నికలల్లో నందవరం మండలం మొత్తం మీద అన్ని ఎంపీటీసీలకు మరియు జడ్పీటీసీకి కూడా దేశాయ్ యూత్ అసోసియేషన్ ద్వారా ప్రజలకు పారదర్శవంతమైన మంచి పరిపాలన మరియు అవినీతి రహిత పాలన అందించడానికి పోటి చెయ్యాలని తీర్మానం చేసుకోవడం జరిగింది. నందవరం మండలం లొని అన్నిగ్రామాల సబ్యులు మరియు గ్రామ ప్రజలు కూడ తమ మద్దతును ప్రకటించటం జరిగిందని అన్నారు. అలాగే మండలంలోని అన్ని గ్రామ సర్పంచులకు కూడ పోటి చేస్తామని చెప్పారు. ఈ నిర?యం వలన స్థానికంగా అన్ని రాజకీయ పార్టీల మీదా ప్రభావం చూపవచ్చని అలాగే మండలంలో ఒక క్రొత్త అధ్యాయానికి తెరతీయవచ్చు అని అంటున్న రాజకీయ విశ్లేషకులు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు రామన్న గౌడ్ మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్టంలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని గత వైసిపి ప్రభుత్వంలో యోగి వేమన మరియు ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయాల్లో అవినీతి అక్రమాల పై విచారణ జరిపించాలని వినతి



### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిగారికి రాష్ట ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న వినతి.

**అన్నమయ్య జిల్లా జూలై 13 పల్లె వెలుగు** రాష్టంలో 17 ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్,నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని,అలాగే గత వైసిపి ప్రభుత్వంలో యోగివేమన మరియు ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయాల్లో అవుట్ సోర్సింగ్ పోస్టులు భర్తీ చేసి ఎటువంటి రోస్టర్ విధానం పాటించకుండా అవినీతి అక్రమాలుకు పాల్పడ్డారని విచారణ జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్లాలని %ూణూఖ% రాష్ట ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న బ ృందం ఆదివారం రాయచోటి పట్టణం మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో ఉన్న 17 విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థుల పరిస్థితి పరిశోధన కేంద్రాలుగా ఉండవలసిన విశ్వవిద్యాలయాలు నిధులు,సిబ్బంది కొరతతో కొట్టుమిట్టాడుతున్నాయని, ప్రొఫెసర్స్, నాన్ టీచింగ్ పోస్టు భర్తీ చేయకపోవడంతో రుసా మరియు యూజీసీ నిధులు రాకుండా నిలిచిపోయాయి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 17 ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో 14 విశ్వవిద్యాలయాల్లో ఇన్చార్జి పాలన కొనసాగుతుందన్నారు.

ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఇంచార్జ్ పాలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అదేవిధంగా గత వైసిపి ప్రభుత్వం హయాంలో యోగివేమన మరియు ఆర్కిటెక్చర్ విశ్వవిద్యాలయాల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బామ్మర్ది ఈసీ సురేంద్రనాథ్ రెడ్డి అనధికారికంగా ఆ ప్రభుత్వ ఆయాంలో ఆర్కిటెక్చర్ రిజిస్ట్రార్ గా కొనసాగుతూ అక్రమ పద్ధతిలో ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా రోస్టర్ పద్ధతి లేకుండా నిరుద్యోగుల నుండి లక్షల రూపాయలు డబ్బులు తీసుకొని యోగివేమన మరియు ఆర్కిటెక్చర్ విద్యాలయాల్లో ఔట్ సోర్సింగ్ పోస్టు నియమించారన్నారు.పై అంశాలన్నీ రాష్ట్ర ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్లాలని మంత్రికి వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు రాయచోటి నాయకులు రవీంద్ర, శివ కేశవ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాళహస్తీశ్వరస్వామిని దర్శించుకున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు



**నంద్యాల ప్రతినిధి. జూలై 13 . (పల్లె వెలుగు ):**తిరుపతి జిల్లాలోని ప్రముఖ శ్రీ కాళహస్తీశ్వరస్వామి వార్లను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డిలు ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులకు శ్రీ కాళహస్తీశ్వర దేవాలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా, స్వామి అమ్మవారి దర్శనము అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదం అందించి శాల్వతో సన్మానం చేసి శ్రీ కాళహస్తీశ్వర స్వామి పటం అందించి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులను దీవించారు.



## శ్రీవారి దర్శనం కోసం కాలినడకన తిరుమలకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు



**తిరుపతి. జూలై 13 . (పల్లె వెలుగు ):**కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ఆదివారం సాయంత్రం తిరుపతిలోని అలిపిరి మెట్ల మార్గం ద్వారా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివచరణ్ రెడ్డిలు పాదయాత్ర గా వెళ్లారు. రాత్రి తిరుమలలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు బస చేసి సోమవారం తెల్లవారుజామున వి ఐ పి బ్రేక్ దర్శనంలో శ్రీవారిని దర్శించుకుంటారు.



# డిగ్రీ కళాశాలలో నోటిఫికేషన్ ఇవ్వడంలో జాప్యమేల

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి వినతిపత్రం అందజేసిన పి ఎస్ ఎఫ్ రాష్ట అధ్యక్షుడు నాగరాజు

**అన్నమయ్య జిల్లా జూలై 13 పల్లె వెలుగు** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం కాకపోవడంతో ఇప్పటికే విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు ఇంటర్మీడియట్ విద్య సంవత్సరం మొదలై 2 నెలలు గడువు దాటిన ఇంత వరకు అడ్మిషన్ జరగడం లేదని వారు అన్నారు.ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అడ్మిషన్ లు జరపాలని రాయచోటి పట్టణం లోని స్థానిక మంత్రి కార్యాలయంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి ప్రోగ్రెస్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు వినతి పత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరం మొదలై దాదాపు రెండు నెలలు కావస్తున్న ఇంతవరకు అడ్మిషన్ నోటిఫికేషన్ ఇవ్వకుండా విద్యార్థులను చదువుకు దూరం చేసే పరిస్థితి ఉందని ఈ సందఠరేగా వారు ఆవేదన వ్యక్తం చేశారు మారుతున్న విద్యా ప్రమాణాలకు అనుగుణంగా విద్యార్థులు సాంకేతిక విద్య వైపు మగ్గు చూపిస్తూ ఉండడంతో డిగ్రీ విద్యకు ఆదరణ తగ్గుతుందని ని ఈ సందఠరేగా వారు ఆవేదన వ్యక్తం చేశారు దీనిపైన ప్రభుత్వం డిగ్రీ అడ్మిషన్లు ఆన్లైన్ లేదా ఆఫ్ లైనా అనే విషయంలో సందిగ్ధంలో ఉంటే ఒకవైపు ప్రవేట్ కాలేజీలు యదేచ్ఛగా ముందస్తు అడ్మిషన్లు చేసుకుంటూ మా కళాశాలలోనే అడ్మిషన్లు చేసుకోండి అని ప్రణాళికలో రచించుకుంటూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కనుమరుగయ్యే పరిస్థితుల్లో ఉందనడంలో అతిశయోక్తి లేదని ఈ సందఠరేగా వారు తెలియజేశారు గత పాలకవర్గం చేసిన తప్పే ఈ ప్రభుత్వం చేస్తుందని వారు హెచ్చరించారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పష్టమైన విధానాలతో డిగ్రీ ప్రవేశాలు ప్రారంభించాలని కోరారు లేనిపక్షంలో విద్యార్థి యువజన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందఠరేగా వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు విజయ్ నాయకులు ప్రవీణ్, కిషోర్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# మాల మహానాడు జమ్మలమడుగు నియోజకవర్గ అధ్యక్షుడుగా ఆవుల వినయ్ కుమార్ ఎన్నిక

## నియోజకవర్గ కమిటీని అధికారకంగా పాటించిన జిల్లా అధ్యక్షులు చెవుల తిరుపాల్

**జమ్మలమడుగు జులై 13 పల్లె వెలుగు** జమ్మలమడుగు పట్టణం లోని స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా లో మాల మహానాడు నూతన కమిటీని ఎన్నిక అయినట్లు కడప జిల్లా మాల మహానాడు అధ్యక్షులు చెవుల తిరుపాల్ తెలిపారు .ఆయన మాట్లాడుతూ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు కిషోర్ బాబు ఆదేశానుసారం జిల్లా అధ్యక్షుడు చెవుల తిరుపాల్ నాయకత్వంలో జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు బిర్రు విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నికైనట్లు తెలిపారు. మాల మహానాడు మాజీ జిల్లా అధ్యక్షుడు కీర్తిశేషులు బిర్రు నెల్సన్ కుమార్ మరణం అనంతరం జమ్మలమడుగులో ఆయన అడుగుజాడల్లో నడిచిన యువకులకు పెద్దపీట వేస్తూ ఈరోజు నియోజకవర్గ అధ్యక్షుడుగా ఆవుల వినయ్ , సెక్రటరీగా కుందా ఉదయ్ కిరణ్ , జాయింట్ సెక్రెటరీగా మంచాల చెన్నయ్య,ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం ప్రకారం ప్రతి పేదవారికి కూడు, గూడు ,గుడ్డ ప్రభుత్వమే ఇవ్వాలి. ప్రతి ఒక్క కుటుంబానికి మూడు ఎకరాల భూమి ప్రభుత్వం ఇవ్వాలి. ప్రభుత్వాలు మారుతున్న మాలలు ను మాత్రం అభివ ృద్ధికి దూరంగానే పాలకవర్గాలు నెట్టుకొస్తున్నారు. మా దళితుల ఓట్లతో ప్రభుత్వాలు అధికార లోకి వస్తున్న అధికారంలోకి వచ్చిన వెంటనే మమ్మల్ని మర్చిపోయి మా దళితుల మీదనే దాడులు చేస్తున్నారు. దేశంలో ,రాష్ట్రంలో దళితుల మీద దాడులు అరికట్టాలి. ఎస్సీ ఎస్టీ కేసులను సత్వరమే న్యాయం చేయాలి. నియోజకవర్గ వ్యాప్తంగా మాలలకు ఎటువంటి సమస్య తలెత్తిన మాల మహానాడు కమిటీ అండగా పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం కోసం ఎంతవరకైనా పోరాటం చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం అని అన్నారు. మాలలు ఆర్థికంగా, సామాజికంగా, అభివ ృద్ధి అయ్యేందుకు మా కమిటీ పోరాడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అవిశ శ్రీనివాసులు, కార్యదర్శి శీలం రాజు, కార్యదర్శి ఆర్లొడే, జిల్లా అధికార ప్రతినిధి మెల్ల రాజశేఖర్, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు బిర్రు విక్రమ్ కుమార్, పట్నం ప్రసన్న, దూల చెన్నప్ప, నల్ల పల్లె చెన్నయ్య, బిర్రు జాషువా, పొన్నతోట సురేంద్ర, బుగా సాల్మన్,రాజు మాల మహానాడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సెయింట్ లూక్స్ అందుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం



**నంద్యాల ప్రతినిధి. జూలై 13 . (పల్లె వెలుగు ):**నంద్యాల జిల్లా కేంద్రంలో డాక్టర్ పరదేశి ప్రీతి ఫిలోమిన రాబిన్ ఎబినేజర్ వివాహ సందరరేగా సెయింట్ లూక్స్ అందుల పాఠశాలలో మరియు నందమూరి నగర్ పట్టణ అనగారిన అనాధ ఆశ్రమములో మధ్యాహ్నం రాత్రి కాల సమయంలో చిన్నపిల్లలకు విద్యార్థిని విద్యార్థులకు భోజన ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో తెలుగు ఉభయ రాష్ట్రాల క్రిస్టియన్ జేఏసీ లీడర్స్ పాస్టర్ జానయ్య మన్నెం, పీటర్, జోసెఫ్, జాషువా, సురేష్, యేసు రాజు పాల్గొన్నారు. ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు సుబ్బరాయుడు రాజేశ్వరి శేఖర్ చర్చల్ క ృతజ్ఞత వందనాలు తెలియజేశారు.




# ప్రొద్దుటూరు మునిసిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు అండగా కాంగ్రెస్ పార్టీ





## - కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా

**ప్రొద్దుటూరు జులై 13 నంది పత్రిక** గత 25 రోజుల నుండి సమ్మె చేస్తున్న కార్మికులకు మద్దతు తెలిపిన ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇరాన్ బాషా ఆదివారం మునిసిపల్ కార్యాలయం బయట సమ్మె ప్రాంగణానికి విచ్చేసి మద్దతు తెలియచేసారు.

ఈ సందర్భంగా ఇరాన్ బాషా మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ కార్మికులకు న్యాయం చేయాలనీ అయన డిమాండ్ చేసారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జి ఓ 36 ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇవ్వాలని డిమాండ్ చేసారు.ప్రతి అవుట్ సోర్సింగ్ కార్మికులకు 26 వేల రూపాయల వేతనం చెల్లించాలని, వీరి ఉద్యోగాలకు పెర్మనెంట్ చేయాలనీ

అలాగే ఈ కార్మికుల జీతాలు తక్కువ కాబట్టి వీరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత కలిగించాలని డిమాండ్ చేసారు. కూటమి ప్రభుత్వం కమిటీల పేరుతో కాలక్షేపం చేయకుండా కార్మికులకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేసారు ఇరాన్ బాషా. తమకు న్యాయం జరిగేంత వరకు అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కార్మికులకు భరోసా ఇచ్చారు

కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇరాన్ బాషా.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గోసంగి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# తిమ్మినోని పల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**వెల్దండ జూలై 13 (పల్లె వెలుగు దినపత్రిక)** వెల్దండ మండల పరిధిలోని తిమ్మినోని పల్లి గ్రామంలో ఆదివారం సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యా యి.మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి మాజీ ఎంపి టిసి హరి కిషన్ నాయక్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి సీసీ రోడ్డు పనులను ప్రారంభిం చారు.ఈ సంద రరేగా వారు మాట్లాడారు.... కోట్ర గేటు నుండి తిమ్మినోని పల్లి గ్రామానికి బీటీ రోడ్డును ఎమ్మెల్యే కసిరెడ్డి మంజూరు చేశారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ గ్రామానికి బీటీ రోడ్డు పనులు కొనసాగుతు న్నాయి.అందులో భాగంగా గ్రామంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ రాజేష్ రెడ్డి నాయ కులు రమాకాంత్ రెడ్డి శోభన్ రవి గౌడ్ నరసిం హ మాధవ రెడ్డి యాదవ రెడ్డి రాములు శ్రీశైలం సత్తయ్య శేఖర్ గౌడ్ శ్రీను యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిసిఆశాజ్యోతి తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ గారిపై దాడి చేయడం హేయమైన చర్య

## ఈ దాడిని కల్వకుర్తి బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది



**కల్వకుర్తి జులై 13 (పల్లె వెలుగు దినపత్రిక)** కల్వకుంట్ల కవిత గారు బీసీలను ఏదో ఉద్ధరిస్తాను బీసీలకు తరఫున పోరాటం చేస్తామని చెప్పేసి నిన్న మొన్న మాయ మాటలు చెబుతుంది కానీ బీసీల మీద దాడి చేస్తుంది దీని అర్థం బీసీలను మొత్తాన్ని పక్కకు నెట్టేసి బీసీల నాయకత్వం సాధించాలనుకుంటుందేమో అర్థం కావట్లేదు. మీ చర్యలే బీసీల పక్షాన ఉన్నారా లేదా అని తెలియజేస్తుంది నిజంగా తీన్మార్ మల్లన్న ఏదైనా మీపైన కామెంట్ చేసి ఉంటే పోలీస్ స్టేషన్ కి వెళ్లి కేసు పెట్టొచ్చు ఇంకేదైనా న్యాయపరమైన చట్టపరమైన చర్యలకు ఉపక్రమించవచ్చు కానీ భౌతికంగా దాడి చేయడం నిజంగా ఇది హేయమైన చర్య ఇది యావత్ తెలంగాణ బీసీల పైన దాడి జరిగినట్టుగానే భావిస్తున్నాం కచ్చితంగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు దీనిపైన కచ్చితంగా తీవ్రమైన చర్య తీసుకోవాలని ఈ చర్యకు కారణమైన వ్యక్తులందర్నీ అరెస్టు చేయాలని కల్వకుర్తి బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తరఫున డిమాండ్ చేయడంజరిగింది

# శాసన సభ్యులు జైపాల్ యాదవ్ గారిపై విమర్శలు తగవు

**నాగర్ కర్నూల్ జులై 13 (పల్లె వెలుగు దినపత్రిక )** కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి మండలం గట్టుఇప్పల పల్లి గ్రామ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులను నిన్న పోలీసులు అరెస్టు చేసిన సందరరేలో సంఘీభావం తెలుపడానికి వచ్చిన మాజీ శాసన సభ్యులు జైపాల్ యాదవ్ గారు గట్టుఇప్పల పల్లి గ్రామానికి గతంలో రోడ్డు మరియు పాఠశాల భవనం, హాస్టల్, హాస్పిటల్, సబిస్టేషన్ ను మంజూరు చేసానని మండల విషయంలో కూడా బీ ఆర్ ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ గారు మరియు గౌరవ అద్యక్షుడు కేటీఆర్ గారు గత ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుండి బీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ని గెలిపిస్తే మండల కేంద్రము గా ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది, కానీ ఆ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కి వోట్లు వేసారని ఎన్నికల ప్రచారంలో ప్రస్తుత శాసన సభ్యులు కసి రెడ్డి నారాయణ రెడ్డి గారు కూడా మండల విషయంలో హామీ ఇచ్చారని గతంలో ఆయన ఎమ్మెల్సీ గా ఉన్నప్పుడు కూడా దీక్ష శిబిరము వద్దకు వచ్చి హామీ ఇచ్చారని మరి ఇచ్చిన మాట ప్రకారము కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి శాసన సభ్యుడిగా గెలిచి 18 నెలలు గడిచిన కూడా మండల విషయంలో ఎలాంటి చర్యలు చేపట్టకపోగా గట్టు ఇప్పలపల్లికి దిక్కు దివానా లేదు మొత్తం నేనే చేసిన అని అన్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు చిన్న చూపుగా మాట్లాడారనిలి విమర్శించడం జరిగింది, దీనిమీది కాంగ్రెస్ నాయకులు జైపాల్ యాదవ్ గారు గట్టుఇప్పల పల్లి గ్రామానికి ఏమీ చేయలేదని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని ఈవిధంగా విమర్శించడం కాంగ్రెస్ నాయకులకు తగదని బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు తెలియజేసారు ఒక వేళ గట్టుఇప్పల పల్లి గ్రామం అభివ ృద్ధి గురించి మాట్లాడాలంటే కాంగ్రెస్ నాయకులు ఎవరేంచేసారో మాట్లాడడానికి బహిరంగ చర్చకు రావాలని సవాలు విసరడం జరిగింది, ఇకనైనా కాంగ్రెస్ నాయకులు బుద్ధి తెచ్చుకొని విమర్శించడం మాని అభివ ృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఇచ్చిన మాట ప్రకారము గట్టుఇప్పల పల్లి గ్రామాన్ని మండల కేంద్రము గా ఏర్పాటు చేయాలని అలాగే గట్టుఇప్పల పల్లి గ్రామంలో బ్యాంకు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి ఇంకా నిరసన కార్యక్రమాలు చేపడతామని బీ ఆర్ ఎస్ నాయకులు హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోలం జయమ్మ వెంకటయ్య గారు, మండల క ృష?య్య, చింతలపల్లి శరత్ చంద్రశర్మ, ముకురాల అశోక్ గౌడ్, ఏదుల అనిల్, ఏదుల శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారులి



# ప్రజల ఇబ్బందులను తీర్చిన యువ నాయకుడు

## శేశ్రీ యాదవ్ శ్రీశైలం





**కల్వకుర్తి జులై 13(పల్లెవెలుగు దినపత్రిక)** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామం నుండి తలకొండపల్లి మండలానికి వెళ్లే రోడ్డు గుంతల మయంగా ఉండడంతో గ్రామ ప్రజలు మరియు మండలానికి వెళ్లే వాహనదారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని రాంపూర్ గ్రామ మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మరియు బిఆర్ఎస్ పార్టీ తలకొండపల్లి మండల యువ నాయకుడు శేశ్రీ యాదవ్ శ్రీశైలం గారి ద ృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఆయన వెంబడే స్పందించి రాంపూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకుల సహకారంతో గుంతల మయంగా ఉన్న మట్టి రోడ్డుకు శేశ్రీ యాదవ్ శ్రీశైలం గారు దాదాపు తన సొంత 40,000 రూపాయల ఖర్చుతో( అక్షరాల నలభై వేలు)మొరం కొట్టించి వాహనదారులకు మరియు గ్రామ ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్డు మరమ్మత్తులు చేయించడం జరిగింది. ఈ విషయంపై గ్రామ ప్రజలు వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ రోడ్డుకు మొరం కొట్టించిన నాయకులకు క ృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ మాజీ ఎంపిటిసి కటికల యాదయ్య, తాజా మాజీ ఉపసర్పంచ్ యెన్నం మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ దుగ్గాపురం యాదయ్య, రాంపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సప్పిడి ఆంజనేయులు, మాజీ టెంపుల్ చైర్మన్ %వీ% రాఘవేందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి తిక్కల వెంకటయ్య, తాజా మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు, చిలికం పకీర, నాయకులు చిన్న హరి మోహన్ రెడ్డి, మాధు రామ్ రెడ్డి, బైండ్ల రామదాసు, కటికల పెంటయ్య, మీసాల అంజయ్య, నిమ్మల జంగయ్య, కటికల కొమురయ్య, చిలకం శేఖర్ రొయ్యల చిన్నయ్య, పోలే శ్రీశైలం, సప్పిడి శివ శ్రీకాంత్,చింటూ, జంగిలి, ప్రవీణ్, కిరణ్,శివ తదితరులు పాల్గొన్నారు.లి

# కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారి సహకారం తో చెక్కు అందజేత

## కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమళ్ళ కృష్ణ



**వెల్దండ జూలై 13 (పల్లె వెలుగు దినపత్రిక )** వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామ పంచాయతీ కి చెందిన మాడ్గుల రంగయ్య %ూ/ా% మాడ్గుల జంగయ్య కు %జవీ=ఖీ% క్రి%శీ%ద మంజూరు అయిన 32,000/- వేల రూపాయల చెక్కు నూ ఈ రోజూ ఉదయం కుటుంబ సభ్యులకూ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో పాల్గొన్నా నాయకులు గుద్దట్టి లక్ష్మారెడ్డి,నెంట శ్రీను,తిరుపతి నాయక్, కాటిక రాములు, బాలయ్య, కృష?య్య,మాదవులు,విజేందర్ రెడ్డి, ప్రవీణ్ నాయక్, సుధాకర్, అనిల్, అజార్, పాల్గొన్నారు

# కోట శ్రీనివాసరావు మరణంపై మోహన్ బాబు, మంచు విష్ణు స్పందన

టాలీవుడ్ సీనియర్ ఆర్టిస్ట్, లెజండరీ యాక్టర్ కోట శ్రీనివాసరావు (83) ఆదివారం (జూలై 13) నాడు కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం తెల్లవారుఝామున తుది శ్వాస విడిచారు. ఆయన మ ృతిపై టాలీవుడ్ ప్రముఖులు సంతాపాన్ని ప్రకటిస్తున్నారు. ఈ క్రమంలో సీనియర్ నటుడు మోహన్ బాబు, ఆయన తనయుడు మంచు విషు? సోషల్ మీడియాలో స్పందించారు.

# ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు బిజెపి పార్టీ ఎమ్మెల్సీ సోమ వీరరాజు కల్వకుర్తి నియోజకవర్గానికి రాక






## ఘన స్వాగతం పలికిన మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి

**కడ్తాల్ జులై13 (పల్లె వెలుగు దినపత్రిక)** ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు బిజెపి పార్టీ ఎమ్మెల్సీ సోమ వీర్రాజు గారు కల్వకుర్తికి వస్తున్న సందరరేగా కర్తల్ టోల్గేట్ దగ్గర ఘన స్వాగతం పలికిన మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు వారితోపాటు బిజెపి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలకడం జరిగింది మైసిగండి మైసమ్మ తల్లి అమ్మవారి ప్రత్యేక దర్శనం చేయించిన మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి గారు తో పాటు ఆంధ్ర రాష్ట్ర మాజీ అధ్యక్షులు,బిజెపి పార్టీ ఎమ్మెల్సీ సోమ వీర రాజు గారికి ఆలయ అర్చకులు ప్రత్యేక ఘన స్వాగతం పలికి పూజ అనంతరం ఆలయంలో కాసేపు సేదతిరిచి సోమ వీర రాజు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు మైసిగంటి మైసమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలు సుఖశాంతులతో మెలగాలని ఆషాడమాసంలో అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని దీమా వ్యక్తం చేయడం జరిగింది. తదనంతరం ఆమనగల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ కార్యాలయానికి విచ్చేసి కాసేపు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల పైన సుదీరంగా చర్చించుకోవడం జరిగింది రానన్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోనికి రానంది కనుక బిజెపి కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దిష్టం చేయడంతో పాటు మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి గారితో సుదీరంగా చర్చించి రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని బిజెపి నాయకులకు కార్యకర్తలకు రాబోయే రోజులు తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రానంది ఆశ వ్యక్తం చేయడం జరిగింది. ఆమనగల్ బిజెపి పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది ఆమనగల్ మున్సిపాలిటీ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆమనగల్ మాజీ జెడ్పిటిసి కండెహరిప్రసాద్, ఆమనగల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, నాగర్ కర్నూలు జిల్లా కౌన్సిల్ నెంబర్ చెక్కల లక్ష్మణ్, అసెంబ్లీ కో కన్వీనర్ గోరటి నరసింహ, నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కోకన్వీనర్ రవి రాథోడ్, ఆమనగల్ మండలం బీజేవైఎం అధ్యక్షులు శ్రీనివాస్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు రెడ్యా నాయక్,బిజెపి సీనియర్ చందన్ నాయక్, వడ్డే రాజు, బైకాని అశోక్, జంగయ్య,శ్రీను, శ్రీనివాస్ బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తత్తతరులు పాల్గొనడం జరిగింది.



# తీన్మార్ మల్లన్నపై కాల్పులు, బీసీ నాయకుడిపై దాడులు ు తీవ్రంగా ఖండిస్తున్నాం!

## రంగినేని సురేష్



**అమరాబాద్ జూలై13 (పల్లెవెలుగు దినపత్రిక):** జాగృతి కార్యకర్తలు తీన్మార్ మల్లన్న గారిపై కాల్పులు జరపడం, బీసీ నాయకులపై దాడులు చేయడం అంటేప్రజాస్వామ్య, మాటల స్వేఛపై అట్టడుగు నుండి చేసిన దాడి. ఈ చర్యలను రంగినేని సురేష్ గారు తీవ్రంగా ఖండించారు. "బీసీలను అణచివేయాలన్న కుట్రలకు ప్రజలే సమాధానం చెబుతారు. మల్లన్న గారి ధైర్యానికి, నిజాయితీకి మా మద్దతు అఖండంగా ఉంటుందని వ్యక్తం చేశారు

# గ్రామపంచాయతీ ఉద్యోగుల జేఏసీ కమిటీ ఎంపిక.



**భూపాలపల్లి జూలై 13 పల్లె వెలుగు ప్రతినిధి:** తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల జేఏసీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీని ఆదివారం భూపాలపల్లిలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షుడిగా అనుసనూరు రాజా వీరు,ఉపాధ్యక్షుడిగా చిట్యాల.శశి కుమార్,జాలిగాపు.శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శిగా మూషిక రమేష్,సహాయ కార్యదర్శిలుగా యుగేందర్,రమేష్, కోశాధికారిగా అంకం.సదానందం,సహాయ కోశాధికారి తిరుపతి లను ఎన్నుకున్నారు.అదేవిదంగా గౌరవ అధ్యక్షులుగా అబ్దుల్ ముత్తిలిక్,రవీందర్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా దోమల శ్రీనివాస్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# మాదాసి/మాదారి కుర్వ మండల అధ్యక్షులు గా నియామకం అయిన శుభ సందర్భంగా ఎజ్జు తరుణ్ గారికి శుభాకాంక్షలు.

## - గంగం మల్లేష్ యాదవ్.





**నాగర్ కర్నూల్ (పల్లె వెలుగు దినపత్రిక)** తెలంగాణ మాదాసి మాదారి కుర్వ ఎస్సీ సంక్షేమ సంఘం కొల్లాపూర్ మండలానికి సంబంధించిన నూతన మండలాధ్యక్షులుగా నియామకమైన ఎజ్జు తరుణ్ గారికి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు గంగం మల్లేష్ యాదవ్. అనంతరం గంగం మల్లేష్ యాదవ్ గారు మాట్లాడుతూ మాదాసి మాదారి కురువల హక్కుల కోసం నిరంతరం క ృషి చేయాలని ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్నటువంటి ఎస్సీ సర్టిఫికెట్లను మీ హాయంలో జారీ చేసే విధంగా పోరాటాలు కొనసాగిస్తారని, ఆ బీరప్ప స్వామి ఆశీర్వాదంతో పాత, కొత్త కుల బంధువులందరిని కలుపుకొని విజయవంతంగా మీరు కొల్లాపూర్ మండల అధ్యక్షుని పాత్ర నిర్వహిస్తారని మరొక్కసారి మీకు అభినందలు తెలియజేస్తున్నాను.బి

# పేదవాడి కంటి చూపుకి చిరునామాగా మారిన సుంకిరెడ్డి...





## వేల కళ్ళకు వెలుగునిస్తూ విజయవంతంగా ముగిసిన సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిభిరం...

**కల్వకుర్తి జులై 13 (పల్లె వెలుగు దినపత్రిక)** గత తొమ్మిదిరోజులుగా నియోజకవర్గ నిరుపేదలకు నిర్విరామ సేవలు అందిస్తూ విజయవంతంగా ముగిసిన... ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారి ఉచిత కంటి వైద్య శిభిరం...

6000 మందికిపైగా శిబిరాన్ని సందర్శించగా..

4,400 పైగా ఉచిత కంటి పరీక్షల నిర్వహణ,

3,000 వరకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ నిరుపేద కుటుంబాలకు చెందిన 153 మందికి విజయవంతంగా ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్లు పూర్తి... కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో... ఐక్యత ఫౌండేషన్ మరియు శంకర నేత్రాలయ వారిచే సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు... ఉచిత కంటి శిభిరం సేవలను ఉద్దేశించి మాట్లాడుతూ... మేము గత సంవత్సర కాలంగా నియోజకవర్గంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని... మొదటగా ఏర్పాటు చేసిన కంటి శిబిరానికి వచ్చిన ప్రజల స్పందన తెలుసుకొని నియోజకవర్గం వ్యాప్తంగా ఈ కంటి శస్త్ర చికిత్స శిబిరాల అవసరం చాలా ఉందని గమనించి మండలాల వారిగా చాలా మంది నిరుపేదలు ఆర్థిక సమస్యలతో కూడా కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని,వారికి పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తూ అవసరమైన వారికి ఉచిత అద్దాలు పంపిణీ చేస్తూ,నిరుపేదలకు ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్లు చేస్తూ వారికి చూపుకి భరోసానిచ్చే విధంగ ముందుకు సాగుతున్నామని,

ఈ కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన శిబిరానికి తొమ్మిది రోజులుగా మొత్తంగా 6000 మందికి పైగా హాజరయ్యారని,వీరిలో 4,400 పైగా కంటి పరీక్షలు నిర్వహించగా,3000 మందికి ఉచిత అద్దాలు పంపిణీ చేశామనీ, మొత్తంగా కంటి శుక్లాల సర్జరీకి 176 మంది సెలెక్ట్ అవ్వగా వారిలో 153 మంది కంటి శస్త్ర చికిత్సకు హాజరయ్యని, వీరందరికి విజయవంతంగా ఆపరేషన్లు పూర్తయ్యాయని ఇంత పెద్ద ఎత్తున హాజరైన ప్రతి వ్యక్తికి దాదాపు కంటి సమస్యను తీర్చే ప్రయత్నం చేశామని,ఈ సేవలను ఇలాగే కొనసాగిస్తూ నియోజకవర్గంలోని మిగతా మండలాల్లో కూడా ఉచిత కంటి శిబిరాలు ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తామని ఈ సందరరేగా తెలియజేశారు... ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, నరేందర్ గౌడ్, యూసుఫ్, గణేష్,రఘు, యాదయ్య, కొండల్,శేఖర్, రమేష్ నాయక్,శ్రీపతి, రాఘవేందర్,నాగిళ్ల శివ,శ్రీను,కళ్యాణ్,మల్లేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ మద్యం బాటిల్స్ పట్టివేత.

## ఎస్సై ఎస్ లక్ష్మీనారాయణ



**జూపాడుబంగ్లా జులై 13 (పల్లె వెలుగు)** జూపాడుబంగ్లా మండలం పరిధిలోని మండ్లేము గ్రామానికి చెందిన గొల్లగోపి వ్యక్తి వద్ద 15 మద్యం బాటిల్స్ ను జూపాడుబంగ్లా ఎస్ ఐ ఎస్. లక్ష్మీనారాయణ అత్యంత చాకచక్యముగా పట్టుకున్నారు.15 మద్యం సీసాలు, 7 బీరు సీసలు స్వాధీనం చేసుకున్నారు. ఈసందరరేగా ఎస్సై ఎస్. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అక్రమ మద్యం సరఫరా నిబంధనలను అతిక్రమించి ఎవరైనా మద్యం సరఫరా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గొల్ల గోపి పై కేసు నమోదు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# 42% రిజర్వేషన్లతో రాజకీయాలలో మారనున్న బీసీల దశ...



## బీసీలకు విరివిగా పెరగనున్న రాజకీయ అవకాశాలు.. సామాజిక న్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రుణపడి ఉంటాం.. నీలం మధు ముదిరాజ్... ముఖ్యమంత్రి రేవంత్ ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలిపిన బీసీ, ముదిరాజ్ రాష్ట్ర నాయకులు..

**హైదరాబాద్ జులై 13 పల్లె వెలుగు ప్రతినిధి:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర?యం చారిత్రాత్మకమని ఈ నిర?యంతో రాజకీయాలలో బీసీల దశ మారనుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం హైదరాబాద్ జుబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో ముదిరాజ్, బీసీ రాష్ట్ర నాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ గార్లను కలిసి పుషగుచరే ఇచ్చి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి రేవంత్ ను శాలువ, జ్యోతీరావు పూలే ప్రతిమ ఇచ్చి ఘనంగా సత్కరించారు.అనంతరం నీలం మధు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర?యంతో రాజకీయంగా బీసీలకు మహర్దశ రానుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ నలభై రెండు శాతం రిజర్వేషన్లలోను కులవర్గీకరణ చేసి అధికంగా ఉన్న ముదిరాజులను బీసీ డి నుంచి బీసీ ఎ లోకి మార్చి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎక్కువ సీట్లు ఇవ్వాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూ సామాజిక న్యాయం దిశగా పాలన చేస్తు అన్ని వర్గాలకు పెద్ద పీట వేస్తూ సమన్యాయం జరిగేలా నిర?యాలు తీసుకుంటూ పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ లోకమంతా ఎళ్లీళణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చొప్పరి శంకర్ - మనముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, పాండు హైకోర్ట్ అడ్వకేట్, పులిమామిడి రాజు - ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సంగారెడ్డి, బలరాం-జర్నలిస్ట్, చొక్కల రాములు- ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సిరిసిల్ల, ఉప్పరి నారాయణ - దుబ్బాక, మద్దెల సంతోష్- మన ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి, రామచందర్ డీఎఫ్సిసి అధ్యక్షులు సిరిసిల్ల జిల్లా, సుంకరబోయిన మహేష్ -మత్స్యశాఖ డైరెక్టర్ సంగారెడ్డి జిల్లా,దేవరాజ్- ముదిరాజ్ సంఘం యూత్ అధ్యక్షులు, రంజిత్ హుజూర్నగర్, శేఖర్-గజ్వేల్ తదితరులు పాల్గొన్నారు..



# వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి తొలి ఏకాదశి వేడుకలు



**అమరాపురం మేజర్ న్యూస్ జులై 13:** మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నందు ఆదివారం ఆషాడ మాసం తొలి ఏకాదశి వేడుకలను ఆలయ కమిటీ చైర్మన్ రజక నారాయణప్ప, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా స్వామివారికి అర్చకులు రామచంద్రప్ప విశేష పూజలు జరిపించారు. స్వామివారి ఉత్సవమూర్తిని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రజక కులస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# తస్సాదియ్య,, లాబ్ స్టార్ రొయ్య

మాంసాహార ప్రియులకు చేపల్లో 'పులస' ఎలా నోరూరిస్తుందో రొయ్యల్లో లాబ్స్టార్ కూడా అంతే!. ఎప్పుడో ఒక్కసారి మాత్రమే లభించే ఈ రొయ్యను ఆస్వాదించేందుకు పోటీ పడతారు. దీంతో ఈ రొయ్యకు భారీ డిమాండ్ ఉంది. తాజాగా విశాఖకు చెందిన ఓ మత్స్యకారుడి వలకు రెండు లాబ్స్టార్ రొయ్యలు చిక్కాయి. వీటిని ఆదివారం ఫిషింగ్ హార్బర్కు తెచ్చి విక్రయించగా ఒక్కొక్కటీ రూ.2,500 చొప్పున ధర పలికింది. ఒక్కొక్క రొయ్య కిలోన్నర ఉంటుందని మత్స్యకారుడు తెలిపారు. ఈ ?రొయ్య రుచిగా ఉండడంతోపాటు ఎక్కువ రోజులు నిల్వ చేసుకోవచ్చని చెప్పారు.

